
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

20
కరీంనగర్
మంగళవారం ○ 1-8-2017

- కన్నీరుమున్నీరయిన బాధితులు, కుటుంబ సభ్యులు
- చలించి కంటతడిపెట్టిన మీరాకుమార్
- బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం
- అనుమతి నిరాకరణతో సిరిసిల్ల బహిరంగ సభ రద్దు
- కరీంనగర్ టు జిల్లెల్ల ఉత్కంఠ పరిణామాలు
- ముగ్గురు ఎస్పీల సారథ్యంలో వందలాది మంది పోలీసుల బందోబస్తు



బాధితులను పరామర్శించేందుకు కారాగారంలోనికి వెళుతున్న మీరాకుమార్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



జైలు వద్దకు తరలివస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు



బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న మీరాకుమార్

ఉద్వేగం.. ఉత్కంఠ

నేరెళ్ల, జిల్లెల్ల బాధితులకు మద్దతుగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన చలో సిరిసిల్ల కార్యక్రమం ఉద్వేగం, ఉత్కంఠ మధ్య కొనసాగింది.. సిరిసిల్లలో బహిరంగసభ కోసం చేసుకున్న దరఖాస్తును కలెక్టర్ తిరస్కరించారు.. దీంతో కాంగ్రెస్ నేతలు హైకోర్టును ఆశ్రయించారు.. సోమవారం మధ్యాహ్నం 12.40 గంటల సమయంలో లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్, టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కరీంనగర్ జైలులో ఉన్న బాధితులను పరామర్శించారు.. అక్కడి నుంచి డీసీసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.. ఇదే సమయంలో సభకు అనుమతిని నిరాకరిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. అయినా మీరాకుమార్, కాంగ్రెస్ నేతలు నేరెళ్లకు పయనమయ్యారు.. అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు.. ఈ సందర్భంగా వారు తమ బాధలు చెప్పుతూ కన్నీరుమున్నీరయ్యారు.. వారిని చూసి మీరాకుమార్ కంటతడిపెట్టుకున్నారు.. బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు..

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి,కరీంనగర్

8లో

నేరెళ్ల దాడిని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తా..

- బాధితుల గొంతుకలమవుతాం
- లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్

దృశ్యాలు మధ్యపేజీల్లో



కేసీఆర్ బంధువుల చేతిలో ఇసుక మాఫియా

టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



'కాంట్రాక్టు' జీవితాల్లో వెలుగులు...

- విద్యుత్ శాఖలో 1,005 పోస్టుల క్రమబద్ధీకరణ
- విద్యార్హతల ప్రామాణికంగా గ్రేడ్
- ఆనందోత్సహాల్లో సిబ్బంది

6లో

-గణేశ్‌నగర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలి

- కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి,కరీంనగర్

6లో

మరిన్ని కోర్సులకు కౌన్సెలింగ్ అవకాశం కల్పించాలి

● 6 వరకు సర్టిఫికెట్ల పరిశీలన
● 1 నుంచి ఎంకాం వెబ్ ఆప్షన్స్
● పీజీసెట్ కౌన్సెలింగ్ క్యాంప్ ఇన్‌చార్జి డాక్టర్ వరప్రసాద్



ఇంటర్వ్యూ

శాతవాహన యూనివర్సిటీ: 'శాతవాహన యూనివర్సిటీకి పీజీ సెట్ నిర్వహణ లేకపోయినప్పటికీ ఈ సారి మొదటి సారిగా కౌన్సెలింగ్ కేంద్రాన్ని యూనివర్సిటీలో ఏర్పాటు చేయడం సంతోషకరం. గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో ఇప్పటి వరకు శాతవాహన యూనివర్సిటీ సొంతగా పీజీ సెట్, కౌన్సెలింగ్ నిర్వహించలేదు. 2017-18 విద్యాసంవత్సరానికి కొన్ని కోర్సులకు కౌన్సెలింగ్ నిర్వహించుకునేందుకు యూనివర్సిటీలో ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం కొన్ని కోర్సులకు మాత్రమే అవ కాశం ఇచ్చారు. యూనివర్సిటీలో ఉన్న ఎకానామిక్స్ తెలుగు, ఇంగ్లీష్, సోషియాలజీ, లాంటి కోర్సులకు సంబంధించి కరీంనగర్‌లో కౌన్సెలింగ్ కేంద్రం లేదు. వాటికి కూడా ఎస్‌యూలో అవకాశం ఇస్తే బాగుంటుంది' అని కౌన్సెలింగ్ క్యాంప్ ఇన్‌చార్జి, ఎకానామి క్స్ విభాగాధిపతి డాక్టర్ వరప్రసాద్ అన్నారు. ఆయన 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వివరించారు.

ఆంధ్రజ్యోతి: యూనివర్సిటీలో ఎన్ని కోర్సులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు?

వరప్రసాద్: ఈ విద్యా సంవత్సరంలో శాతవాహన యూనివర్సిటీలో ఆరు కోర్సులకు ఎంకాం, ఎమ్మెస్సీ (మ్యాథ్స్, కెమిస్ట్రీ కంప్యూటర్ సైన్స్, బాటనీ,జువాలజీ)లకు మాత్రమే కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాం. ఉమ్మడి జిల్లాకు చెందిన విద్యార్థులకు ఇది మంచి అవకాశం.

ఆంధ్రజ్యోతి: రోజుకు ఎంతమంది హాజరవుతున్నారు?

వరప్రసాద్: రోజుకు ఇంతమంది అని ఏమీ లేదు. ఉదయం 9 గంటల నుంచి నిర్వహించే కౌన్సెలింగ్‌కు ఎంతమంది వచ్చినా వారందరి సర్టిఫికెట్లు పరిశీలించాల్సిందే. మొదటి రోజు 450, రెండో రోజు 650 మంది ఇలా వస్తున్నారు. రాత్రి ఏడు గంటల వరకు కూడా సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుంది. పది మంది వరకు సిబ్బంది విధుల్లో ఉంటున్నారు.

ఆంధ్రజ్యోతి: వీరికి సీట్లు ఎప్పుడు కేటాయిస్తారు?

వరప్రసాద్: జూలై 28 నుంచి అగస్టు 6వ తేదీ వరకు యూనివర్సిటీలో కౌన్సెలింగ్ జరుగుతుంది. అప్పటి వరకు ఎంత మంది సబ్జెక్టుపరంగా వస్తే అంత మందికి కౌన్సెలింగ్ నిర్వహించాల్సిందే. ఎంకాం అభ్యర్థులు ఆగస్టు 1 నుంచి వెబ్ ఆప్షన్ల ద్వారా సీట్లను ఎంపిక చేసుకుంటారు. కౌన్సెలింగ్ పూర్తయిన వారు వెంటనే వెబ్ ఆప్షన్లు ఇచ్చుకుంటారు. వారి మార్కులను బట్టి వారికి కాకతీయ యూనివర్సిటీ అధికారులు సీట్లను కేటాయిస్తారు.

ఆంధ్రజ్యోతి: యూనివర్సిటీలో మీరు నిర్వహించే బాధ్యతలు ఏమిటి?

వరప్రసాద్: యూనివర్సిటీలో నిర్వహించే కౌన్సెలింగ్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకొనే విద్యార్థుల సర్టిఫికెట్లు పరిశీలిస్తాం. మిగతాదంతా కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉంటుంది. ఇక్కడ జరిగినదంతా కాకతీయ యూనివర్సిటీకి నివేదిస్తాం. దాని ద్వారా వారు నిర్ణాయాలు తీసుకుంటారు. కళాశాలల ఎంపిక విద్యార్థులదైతే, సీట్ల కేటాయింపు కేయూ అధికారులు నిర్ణయిస్తారు.

టెక్నాలజీ

వైవిధ్యం జీమెయిల్ ఆప్షన్లు..



● అవగాహన ఉంటే... హ్యాకింగ్‌కు చెక్ ● మెళకువలు పాటిస్తే జీమెయిల్ మరింత సురక్షితం

కోరుట్ల: రోజురోజుకు పెరిగిపోతున్న సాంకేతికత కొత్త మార్పులను తెచ్చిపెడుతోంది. ప్రస్తుతం ప్రతి ఒక్కరికీ మెయిల్స్ వాడకం ఎక్కువైపోంది. ఆఫీసులు, వ్యక్తిగతంగా అని లేకుండా... అన్ని రకాల పనులను జీమెయిల్ ద్వారా చేస్తున్నారు. పాస్‌వర్డ్ ప్రొటెక్షన్‌తో పనిచేసే జీమెయిల్ అకౌంట్‌ను ఇప్పటి వరకు కొంతమంది వినియోగదారులకుఅవగాహన లేకపోవడంతో కొంత మేర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో హ్యాకర్లు ఎప్పటికప్పుడు జీమెయిల్‌ను హ్యాక్ చేస్తున్నారు. అయి తే మెళకువలు పాటిస్తే జీమెయిల్‌ను మరింత సురక్షి తంగా వినియోగించవచ్చు.జీమెయిల్‌లో కొత్తగా వచ్చి న ఆప్షన్లపై 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం..

పాస్‌వర్డ్ ఎంతో కీలకం...

ప్రతీ జీమెయిల్‌కు ఒక్కో పాస్‌వర్డ్ పెట్టుకోవాలి. ఏ ఒక్క రెండు జీమెయిల్ అకౌంట్లను ఒకే మాదిరి పాస్‌



వర్డ్‌లతో వినియోగించడం అసాధ్యం. అంటే ఒక అకౌంట్‌కు ఒక పాస్ట్‌వర్డ్ ఉంటుంది. కొందరు జీమెయిల్‌కు క్లిష్టమైన, మరికొందరు సులభమైన, ఇంకొందరు తమ సెల్‌ఫోన్ నంబర్లను పాస్‌వర్డ్‌లుగా సెట్ చేస్తుంటారు. ఇందులో అధిక మొత్తంలో హ్యాకింగ్ కు గురయ్యేవి సెల్‌ఫోన్ నంబర్లతో కూడిన జీమెయిల్ అకౌంట్లు మాత్రమే. పాస్‌వర్డ్‌లను కొంతమేర క్లిష్టమైన విగా ఎంపిక చేసుకోవాలి. ఎంత పెద్ద, క్లిష్టమైన పాస్‌వర్డ్‌లను సెట్ చేసుకున్నప్పటికీ హ్యాకర్లు కొత్తదారులు వెతుక్కుంటూ మరీ హ్యాకింగ్‌కు పాల్పడు తున్నా రు. అయితే కొన్ని రకాల జీమెయిల్ ఎక్స్‌టెన్షన్ సెట్టింగులు మీ మెయిల్‌కు పూర్తి స్థాయిలో రక్షణ కల్పిస్తాయి. వాటిపై కొంతమేర అవగాహన కలిగి ఉంటే చాలు. మీ మెయిల్ భద్రంగా ఉన్నట్లే.

మీ అకౌంట్‌ను ఎవరైనా లాగిన్ చేస్తున్నారా..?

ప్రస్తుత రోజుల్లో ఒకరి మెయిల్స్‌ను మరొకరు వినియోగిస్తుండడం సర్వసాధారణమైంది. ఇలాంటి సందర్భాల్లోనే జీమెయిల్ అకౌంట్లు తరచూ హ్యాకింగ్‌కు గురవుతుంటాయి. కాగా కొన్ని ఆప్షన్లను సెట్ చేసుకుంటే ఇలాంటి హ్యాకింగ్‌లకు గురికాకుండా బయటపడవచ్చు. మీ జీమెయిల్ అకౌంట్‌లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు లాగిన్ అవ్వడానికి ప్రయత్నిస్తే మీ సెల్ నంబర్‌కు అలర్ట్ వచ్చే విధంగా సెట్ చేసుకోవచ్చు. దీంతోపాటు మన జీమెయిల్ అకౌంట్‌కు మెసేజ్ సైతంవస్తుంది. ఇందుకు జీమెయిల్‌లోని 'పాస్‌వర్డ్ అలర్ట్' ఎక్స్‌టెన్షన్‌ను ఆన్ చేసుకుంటే సరిపో తుంది. జీమెయిల్ అకౌంట్ లాగిన్ అయిన తరువాత కుడివైపున కనిపించే సెట్టింగ్ ఆప్షన్‌లో ఈ 'పాస్‌వర్డ్ అలర్ట్'ను మనం సెట్ చేసుకోవచ్చు. దీని ద్వారా మన వ్యక్తిగత జీమెయిల్ అకౌంట్ కొంతమేర సురక్షితంగా ఉంటుంది.



పంపిన మెయిల్స్‌కు పాస్‌వర్డ్ సెట్ చేయండి...

సాధారణంగా మనం నిత్యం ఎన్నో మెయిల్స్ చేస్తుంటారు. అందులో ముఖ్యమైనవి కూడా ఉంటాయి. అంటే మనం పంపించిన వ్యక్తులు కాకుండా ఇతరులు చూడకూడనివి ఉంటాయి. అలాంటి మెయిల్స్ పంపే ముందు పాస్‌వర్డ్ సెట్ చేస్తే... కేవలం మనం పంపించిన వ్యక్తి మాత్రమే ఆ మెయిల్‌ను చూసుకోవచ్చు. ఇందుకు జీమెయిల్‌లోని 'సెక్యూర్ జీమెయిల్' ఆప్షన్ పని చేస్తుం. ఈ ఆప్షన్ పొందడానికి బ్రౌజర్‌లో ఇన్ స్టాల్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇన్‌స్టాల్ అయిన తరు వాత కంపోజ్ బటన్ పక్కన ఒక తాళం గుర్తుతో మరో బటన్ యాడ్ అయినట్లు కనిపిస్తుంది. దాన్ని క్లిక్ చేస్తే ఎన్‌క్రిప్ట్ చేసి మెయిల్‌ను పంపేఅవకాశముంది. పంపే ముందే దానికి పాస్‌వర్డ్ సెట్ చేసి పంపిస్తాము. అవతలి వ్యక్తి ఆ పాస్‌వర్డ్‌ను చెప్పితే అక్కడి కేవలం ఆ వ్యక్తి మాత్రమే మెయిల్‌ను ఓపెన్ చేసుకునే అవకాశముంది. దీంతో ఇతరులు ఆ మెయిల్స్‌ను చూసే అవకాశం లేకుండా ఉంటుంది.

మీరు మెయిల్ చూశారా..? లేదా ..?


మీకు వచ్చిన మెయిల్స్‌ను మీరు ఎప్పుడు చూశారు..? అనే విషయాన్ని దాన్ని పంపించిన వారు తెలుసుకోవచ్చు. వాళ్ల మెయిల్ ఐడీలకు ట్రాకర్‌ను జోడించుకుంటే ఇది సులభమవుతుంది. అంటే మెయిల్‌లను ఓపెన్ చేయగానేదాన్ని పంపిన వారికి ఆటోమెటిక్‌గా సందేశం వెలుతుంది. మొబైల్స్‌లో మెసేజ్ పంపితే ఎలా డెలివరీ ఆప్షన్ చూపిస్తుం దో.. అదే మాదిరిగా మెయిల్ ట్రాకర్ ద్వారా ఇక్కడ చూపిస్తుంది. ఇందుకు మెయిల్ సెట్టింగ్స్ లోని 'అగ్లి ఈ మెయిల్' ఎక్స్‌టెన్షన్‌ను సెట్ చేసుకుంటే సరిపోతుంది.

వెబ్‌సైట్లను నమ్మొచ్చా లేదా..?

నిత్యం వినియోగించే జీమెయిల్‌కు వందల రకాలకు చెందిన మెయిల్స్ వస్తుంటాయి. అయితే ఇందులో కొన్ని థర్డ్‌పార్టీకి చెందిన మెయిల్స్ ఉంటాయి. మరి కొన్ని హ్యాకర్లు పంపించే మెయిల్స్ ఉంటాయి. ఇందులో కొన్ని మెయిల్స్‌ను క్లిక్ చేస్తే హ్యాకింగ్‌కు గురయ్యే అవకాశాలున్నాయి. మరి అలాంటి మెసేజ్‌లను గుర్తు పట్టడానికి జీమెయిల్‌లో ఒక ప్రత్యేక ఆప్షన్ ఉంటుంది. 'వెబ్ ఆఫ్ ట్రస్ట్' అనే ఆప్షన్ ద్వారా వచ్చే మెయిల్స్‌లో వెబ్‌సైట్‌లను ఫిల్టర్ చేస్తుంది. ఒక్కో మెయిల్‌కు ఒక్కో రేటింగ్ చూపిస్తుంది. ఎక్కువ మొత్తంలో రేటింగ్ వచ్చిన మెయిల్స్ సురక్షితమైనవి, తక్కువ రేటింగ్ వచ్చిన మెయిల్స్ అంత సురక్షితం కానివని అర్థం. ఈ ఆప్షన్ ద్వారా ఇతర మెయిల్స్ జోలికి వెళ్లకుండా జాగ్రత్త పడవచ్చు.

మెయిల్స్‌ను ఫిల్టర్ చేస్తుంది...

ఓపెన్ చేయకుండానే మెయిల్స్ ఎక్కడి నుంచి వచ్చాయో 'జీమెయిల్ సెండర్ ఐకాన్స్' అను ఎక్స్‌టె



మెసేజ్‌లను ఫిల్టర్ చేస్తున్న ఆప్షన్

న్షన్ ద్వారా సులభంగా తెలుసుకోవచ్చు. దీన్ని ఇన్‌స్టాల్ చేసుకున్న తరువాత మీ ఖాతాలోని ప్రతీ మెయిల్ ముందు సంబంధించిన థంబ్‌మెయిల్‌ను డిస్‌ప్లే చేసుకుంటుంది. థంబ్‌మెయిల్‌లో అది ఏ రకమైన మెసేజో ఇట్టే అర్థమైపోతుంది.

కొండగట్టు ఆలయ సమాచారం

కొండగట్టు శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో పూజల వివరాలు

మల్యాల:

1) ఉదయం 4 గంటలకు సుప్రభాతం
2) ఉదయం 4 గంటల నుంచి 5గంటల 30 నిమిషముల వరకు ఆరాధన
3) ఉదయం 5.30 నిమిషముల నుంచి 6 వరకు బాల బోగ నివేదన, హారతి అనుసంధానం.
4)ఉదయం 6 నుంచి సాయంత్రం 4 వరకు ధర్మదర్శనం.
5)ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఆర్జిత సేవలు, నిత్యహారతులు, అభిషేకాలు, అష్టోత్తర శతనామార్చన, సత్యనారాయణస్వామి వ్రతాలు.
6)మధ్యాహ్నం 12గంటల నుంచి 12గంటల 30 నిమిషముల వరకు మహానివేదన, రాజబోగం.
7) మధ్యాహ్నం 12గంటల 30 నిమిషముల నుంచి ఒంటిగంట 30 నిమిముల వరకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ.
8) మధ్యాహ్నం ఒంటి గంట 30 నిమిషముల నుంచి సాయంత్రం



4గంటల 30 నిమిషముల వరకు అష్టోత్తర శతనామార్చన, ధర్మధర్శనం.
9)సాయంత్రం 4గంటల 30 నుండి 6గంటల వరకు స్వామి వారి ఆరాధన, నివేదన అనుసందానం.
10) సాయంత్రం 6నుంచి రాత్రి 8గంటల వరకు ధర్మదర్శనం, కుంకుమార్చన.
11) రాత్రి 8గంటల 30 నిమిషములకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ, కవట బందనం, ఆలయం మూసివేత.

ఉద్యోగులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

● ఎండీ అబూబాకర్,
ఉద్యోగుల సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శి, జగిత్యాల

జగిత్యాల టౌన్ : ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేకంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. ఇలాంటి బోర్డు ఉంటే ఉద్యోగులు నెలవారీ కొంత సొమ్ము దానిలో పొదుపు చేసుకుని ఎప్పుడు అవసరమైతే అప్పుడు సులువుగా తీసుకుని వాడటానికి వీలుంటుంది. ప్రస్తుతం ఉద్యోగుల సంక్షేమ నిధి ఉన్నా దాని నుంచి ఉద్యోగులకు రుణాలు చాలా స్వల్ప మొత్తాలు కొందరికి మాత్రమే లభిస్తున్నాయి. నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి. ఆదాయపు పన్ను పరిమితి పెంచాలి. జిల్లా కేంద్రంలో, మండల కేంద్రాల్లో అద్దె భత్యం 20 శాతం ఇవ్వాలి.



ఉద్యోగి వాయిస్

టాస్క్‌ఫోర్స్ దూకుడు

● కల్తీ, నకిలీపై ఉక్కుపాదం

● 75 మంది జూదరులు, గుట్కా వ్యాపారుల అరెస్టు

కరీంనగర్ క్రైం : అక్రమ దందాలు, కల్తీ ఆహారపదార్థాలు, నాణ్యతలేని నిత్యవసర సరుకులు, నకిలీ వాహన విడిభాగాల దందాలపై కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ ఉక్కుపాదం మోపుతున్నారు. నెల రోజుల వ్యవధిలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు పలు అక్రమదందాలను వెలికితీసి 75 మందిని అరెస్టు చేశారు. 2.12 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. 615 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యం, 750 కిలోల కల్తీ వెల్లుల్లి, అల్లం పేస్ట్‌ను స్వాధీనం చేసుకున్నారు. తాజాగా కరీంనగర్ శివారులోని బావుపేటలో గుట్కా విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం ఆకస్మిక దాడులు చేసి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 51 వేల రూపాయల విలువగల గుట్కాను స్వాధీనం చేసుకున్నారు. కరీంనగర్ కమిషనర్ వీబీ కమలాసన్ రెడ్డి కరీంనగర్ ప్రజల ఆ రోగ్య దృష్ట్యా కమిషనరేట్ పరిధిలో గుట్కా అమ్మకాలను పూరి _గా అరికట్టాలని, అమ్మకందారులపై ఉక్కుపాదం మోపాలని, కమిషనరేట్‌ను గుట్కా రహితంగా చేయాలని ఆదేశించిన నేప ధ్యంలో గుట్కా అమ్మకందారులపై నిఘా ఉంచిన టాస్క్‌ఫోర్స్ సోమవారం ఒక్కసారిగా పంజా విసిరింది. కరీంనగర్‌లోని బావుపేటలో గుట్కా విక్రయిస్తున్నారన్న సమాచారం అందు కున్న టాస్క్‌ఫోర్స్ మూడు బృందాలుగా ఏర్పడి ఆకస్మికంగా పలు ప్రదేశాల్లో దాడులు జరిపి భారీ ఎత్తున గుట్కా పటు ్టకున్నారు. బావుపేటలో కొండ అమర్, వెల్ది శ్రీనివాస్, నర్సింగోజు వెంకటస్వామి, సుదీప్‌పాల్, గుంత సుధాకర్, నాచురాంలను పట్టుకొని వారి వద్ద నుంచి 51 వేల రూపాయల విలువగల గుట్కా స్వాధీనం చేసుకున్నారు. వీరు కొద్ది కాలంగా గుట్కా విక్రయిస్తూ అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నారు. గుట్కా అమ్మకం, సరఫరా చేస్తున్న వారి వివరాలు టాస్క్‌ఫోర్స్‌పోలీసులు సేకరించి, వారి కదలికలపై నిఘా ఉంచారు. గుట్కా విక్రయాలపై దాడులు ఇలాగే కొనసాగుతాయని, అక్రమార్కులు ఎప్పటికైనా వారి అమ్మకాలను నిలుపకపోతే దాడులు తప్పవని హెచ్చరించారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఎస్‌ఐలు కిరణ్, సంతోష్, నాగరాజు, సిబ్బది పాల్గొన్నారు.



బావుపేటలో టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడిలో పట్టుబడిన గుట్కా

మొదటి నెలలో టాస్క్‌ఫోర్స్ దాడులు

● జూలై 1న పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్ రెడ్డి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు

● 3న శంకరపట్నం పోలీస్ స్టేషన్ కస్టడీ నుంచి పారిపోయిన కంజర్ల శ్రీనివాస్‌ను కరీంనగర్‌లో అరెస్టు చేశారు.

● 4న కోతిరాంపూర్‌లో పేకాట ఆడుతున్న ఏడుగురు అరెస్టు, 21,810 రూపాయలు స్వాధీనం, బొమ్మకల్‌లో పేకాట ఆడుతున్న 8 మంది అరెస్టు 24,110 రూపాయల స్వాధీనం.

● 5న అల్కాపురి కాలనీలో 100 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ పట్టివేత, ఇద్దరి అరెస్టు.

● 6న కరీంనగర్‌లో ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేస్తున్న ఐదుగురు వ్యక్తుల ముఠా అరెస్టు.

● 9న కరీంనగర్ రైల్వే స్టేషన్ నుంచి అక్రమంగా తరలిస్తున్న బొగ్గు పట్టివేత.

● 10న దుర్శేడ్‌లో పేకాట స్థావరంపై దాడి, ఏడుగురు వ్యక్తుల అరెస్టు, 14,480 రూపాయలు స్వాధీనం, రేకుర్తిలో పేకాట స్థావరంపై దాడి ముగ్గురి పట్టివేత 3040 రూపాయల స్వాధీనం.

●12న రేకుర్తిలో పేకాట స్థావరంపై దాడి, ఏడుగురు అరెస్టు 19,540 రూపాయలు స్వాధీనం.

● 13న కరీంనగర్‌లోని పాతబజార్‌లో 5,430 రూపాయల విలువైన గుట్కా పట్టివేత, ఇద్దరి అరెస్టు, హసన్‌పర్తి నుంచి మహారాష్ట్రకు తరలిస్తున్న 170 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం కోతిరాంపూర్‌లో పట్టి వేత, కేసు నమోదు.

● 14న జ్యాప్రీ రోడ్‌లో శ్రీవెంకటసాయి నూనె గిర్నీలో కల్తీ ఆయిల్ పట్టివేత, కేసు నమోదు.

● కరీంనగర్‌లో మట్కా నిర్వహిస్తున్న 12 మంది అరెస్టు, 82,900 రూపాయులు, మొబైల్స్ స్వాధీనం, రామలింగేశ్వర రైస్ మిల్‌లో 345 క్వింటాళ్ల రైస్ పట్టివేత, కేసు నమోదు.

● 17న మారుతినగర్‌లో అక్రమంగా తయారు చేస్తున్న కల్తీ ఆయిల్ పట్టివేత, ఆనంద్ అనే వ్యక్తి అరెస్టు. మారుతి నగర్‌లో హోటల్‌లో పశువుల కోసం నిల్వ ఉంచిన కల్తీ ఎరువులు పట్టివేత, కేసు నమోదు.

● 19న సాయినగర్‌లోని స్వాతి ఆయిల్‌లో తయారు చేస్తున్న కల్తీ ఆయిల్ పట్టివేత, కేసు నమోదు.

● 20న రేకుర్తి, విజయపురి కాలనీలో నిల్వ ఉంచిన 750 కిలోల కల్తీ అల్లం, వెల్లులి పేస్టు పట్టివేత, కేసు నమోదు. కరీంనగర్ కమాన్ రోడ్‌లో నకిలీ ఆటో మొబైల్స్ స్పేర్ పార్ట్స్ విక్రయిస్తున్న బొమ్మనబోయిన అర్జున్ అరెస్టు. సప్తగిరి కాలనీకి చెందిన బాకం రాజు ఎలాంటి అనుమతి లేకుండా ఆయిల్ సరాఫరా చేస్తుండగా పట్టుకొని ఏసీటీవోకు అప్పగింత, 54,420 రూపాయల జరిమాన విధింపు.

● 21న గంజ్ ఏరియాలో 41 క్వింటాళ్ల అక్రమ బెల్లం నిల్వల పట్టివేత, అబ్కారీ పోలీసులకు అప్పగింత. కరీంనగర్‌లోని ఆరెపల్లి దర్గా వద్ద పేకాట ఆడుతున్న నలుగురి అరెస్టు, 1600 రూపాయల స్వాధీనం, రూరల్ పోలీసులకు అప్పగింత.

● 22న కోతిరాంపూర్‌లో ఎండీ అంజద్ వద్ద 100 లీటర్ల పీడీఎస్ కిరోసిన్ పట్టివేత.

● 23న కృష్ణనగర్‌లో వ్యభిచారం గృహంపై దాడి, నిర్వాహకురాలు, యువతి, ఐదుగురు విటులను పట్టుకొని, 34 వేల రూపాయలు, ఒక కారు, రెండు బైకులు, ఏడు మొబైల్స్ స్వాధీనం.

● 24న అశోక్‌నగర్, మంకమ్మతోటలో దాడులు... కొమురెల్లి అంజయ్య, జవ్వాజి శ్రీనివాస్, ఎల్లెంకి ఆనందంల వద్ద 100 లీటర్ల పీడీఎస్ కిరోసిన్ పట్టివేత, పౌరసరఫరాల అధికారులకు అప్పగింత.

● 25న కాపువాడలో అక్రమంగా నిల్వ ఉంచిన పెద్ది ప్రవీణ్‌కు చెందిన 218 బస్తాల్లోని 8,100 కిలోల కల్తీ పప్పు ధాన్యాలు పట్టివేత, కేసునమోదు. నగునూరు గ్రామ శివారులో ఎలాంటి అనుమతి లేకుండా అన్ని రకాల కర్రతో చారుకోల్ తయారు చేస్తున్న బొమ్మ లక్ష్మీ చారుకోల్ డిపోపై చర్యకు ఫారెస్టు డిపార్ట్‌మెంట్‌కు అప్పగింత.

● 26న కరీంనగర్‌లోని సరస్వతినగర్‌లో కల్తీ, నకిలీ, గడువు ముగిసిన తినుబండారాలు శార్వాని ట్రేడర్స్‌పై దాడి, ఓనర్ సమక్షంలో దాదాపు 5 లక్షల సామాగ్రి సీజ్ చేసి నగర శివారులో దహనం చేసిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్. కరీంనగర్‌లోని మంకమ్మతోటలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న శివరాం(సాయి వెంకటేశ్వర నర్సింగ్ హోం) హాస్పిటల్‌పై టాస్క్‌ఫోర్స్ దాడి, రెండవ పట్టణ పోలీసులకు అప్పగింత.

● 28న సైదాపూర్ మండలం వెన్నంపల్లి శివారులోని విష్ణు ఆయిల్ ఇండస్ట్రీపై టాస్క్‌ఫోర్స్ దాడి, కల్తీ ఆయిల్ సీజ్, హుజూ రాబాద్ పట్టణంలోని వరంగల్ రోడ్‌లో గల సరస్వతి ట్రేడర్స్‌పై దాడి, 2 వేల లీటర్ల కల్తీ ఆయిల్ పట్టివేత, హుజూరాబాద్ పట్టణ పోలీసులకు అప్పగింత.

● 29న కరీంనగర్‌లోని హుస్సేనిపురా, విజయపురి కాలనీలలో టాస్క్‌ఫోర్స్ దాడి, 500 లీటర్ల కిరోసిన్ పట్టివేత, ముగ్గురిని పట్టుకొని సివిల్ సప్లై అధికారులకు అప్పగింత.

● 30న కరీంనగర్‌లోని శివాజీనగర్‌లో పేకాట ఆడుతున్న ఐదుగురి అరెస్టు, 45 వేల రూపాయలు, ఐదు మొబైల్స్ స్వాధీనం చేసుకొని మూడవ ఠాణా పోలీసులకు అప్పగింత, కేసు నమోదు.

● 31న కరీంనగర్‌లోని బావుపేటలో గుట్కా విక్రయిస్తున్న ఆరుగురి అరెస్టు, 51 వేల రూపాయల విలువైన గుట్కా పట్టివేత.

‘పీటీవో’ ఎస్సైగా ఎంపికైన సంతోష్



సంతోష్

జమ్మికుంట: పట్టణానికి చెందిన డికొండ సంతోష్ ఆదివారం రాత్రి వెలువడిన ఎస్సై పరీక్ష ఫలితాలలో తెలంగాణ రాష్ట్రంలో మొదటి ర్యాంక్ సాధించి పోలీస్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ (పీటీవో) ఎస్సైగా ఎంపికయ్యాడు. సత్యనారాయణ-నిర్మల దంపతుల కుమారుడు సంతోష్ నిరుపేద కుటుంబంకావడంతో తండ్రి ఎలక్ట్రిషన్ వర్క్ చేస్తూ సంతోష్‌ను బీటెక్-మెకానికల్ ఇంజనీరింగ్ వరకు చదివించుకున్నాడు. పీటీవో ఎస్సై పరీక్షకు రాష్ట్ర వ్యాప _ంగా 3వేల మంది దరఖాస్తు చేయగా, 1700ల మంది పరీక్షలు రాశారు. వారిలో 400 మంది ఎంపి కయ్యారు. అన్ని టెస్ట్‌ల తర్వాత 76మంది మిగులగా, చివరి పరీక్షలో ఆరుగురు ఎంపికయ్యారు. వారిలో సంతోష్ మొదటి ర్యాంక్ సాధించి జమ్మికుంట పేరును నిలబెట్టారని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఓపెన్ డిగ్రీలో ఆడ్మిషన్లు ప్రారంభం

శాతవాహన యూనివర్సిటీ: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల విభాగంలో 2017-18 విద్య సంవత్సరానికి గాను డిగ్రీ మొదటి సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, కో ఆర్డినేటర్ గుండా శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత, అసక్తి గల (అర్హత పరీక్ష, ఇంటర్, డిప్లొమో, ఐటీఐ ఉత్తీర్ణులు,) అభ్యర్థులు ఆడ్మిషన్ తీసుకోవాలని సూచించారు.

అంతర్జాతీయ పోటీల్లో రిటైర్డ్ హెడ్‌కానిస్టేబుల్ ప్రతిభ

కరీంనగర్ క్రైం : జూలై 22, 23 తేదీల్లో మలేషియాలో జరిగిన ఇంటర్నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో రిటైర్డ్ హెడ్‌కానిస్టేబుల్ యేసురత్నం డిస్కస్‌త్రో విభాగంలో తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సాధించాడు. సోమవారం కమిషనరేట్ కేంద్రంలో జిల్లా పోలీసు అధికారుల అసోసియేషన్ తరపున ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హుజూరాబాద్ ఏసీపీ ఎం రవీందర్ రెడ్డి యేసురత్నంను సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్‌పెక్టర్‌తుల శ్రీనివాసరావు, గౌస్‌బాబా, ఆర్ఐ బి గంగాధర్, పోలీసు అధికారుల అసోసియేషన్ అధ్యక్షులు ఎం సురేందర్, ఉపాధ్యక్షులు, సభ్యులు పండరి, రవి, పాల్గొన్నారు.

రూ.5200 పలికిన పత్తి ధర


జమ్మికుంట: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర రూ.5200 పలికింది. స్థానిక మార్కెట్‌కు 1336 క్వింటాళ్లు విడి పత్తి, 52క్వింటాళ్లు గోనె సంచుల్లో రైతులు విక్రయానికి తీసుకువచ్చారు. గరిష్ట ధర రూ.5200, సగటు ధర రూ.5వేలు, నికర ధర రూ.4800లు చెల్లించి ప్రైవేట్ ట్రేడర్స్ పత్తి కొనుగోళ్లు చేపట్టారు

సైన్స్ అధికారి పోస్టు కోసం దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్ అర్బన్ : జిల్లా సైన్సు మ్యూజియంలో జిల్లా సైన్సు అధికారిగా / క్యూరేటర్‌గా విధులు నిర్వహించుటకు సైన్స్ బ్యాక్‌గ్రౌండ్ కలిగి ఆసక్తిగల జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి పి రాజీవ్ ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తేదీ సాయంత్రం 5 గంట లోపు పోస్టుద్వారాగాని, నేరుగా గాని గతంలో చేసిన ఏవైనా కార్యక్రమాలు సైన్సు ప్రాజెక్టులుగాని ఉంటే అట్టి వివరాలతో దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

బావిలో పడ్డ ఎలుగుబంటి

● రక్షించిన ఫారెస్ట్ అధికారులు



బావిలో ఉన్న ఎలుగుబంటి

హుజూరాబాద్ రూరల్: మండలంలోని సిర్సపల్లి గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో ఎలుగుబంటి పడగా సోమవారం ఫారెస్ట్ అధికారులు రక్షించి బయటికి తీశారు. తుమ్మనపెల్లి గ్రామానికి చెందిన మిడిదొడ్డి వెంకటయ్య వ్యవసాయ బావిలో రాత్రి పడినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు, సిర్సపల్లి ఉపసర్పంచ్ కరుణాకర్‌లు గ్రామస్థుల సహకారంతో వల వేసి ఎలుగుబంటిని బావిలో నుంచి తీశారు. కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి ముంతాజ్‌అలీ, సెక్షన్ ఆఫీసర్ సంతోష్ కుమార్, బీట్ ఆఫీసర్ చంద్రమౌళి పాల్గొన్నారు.

అర్బన్ బ్యాంక్‌కు సెప్టెంబర్ 14న ఎన్నికలు

కరీంనగర్ అర్బన్: కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకు పాలకవర్గ ఎన్నికలను ప్రారంభించాల్సిందిగా ఉమ్మడి హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు ఆదేశా నుసారం అర్బన్ బ్యాంకు పాలకవర్గం ఎన్నికలు నిర్వ హించుటకు జిల్లా సహకార అధికారి కార్యాలయం అసిస్టెంట్ రిజిస్ట్రార్‌ను ఎన్నికల అధికారిగా నియ మిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని జిల్లా సహకార అధికారి జి ఇంద్రసేనారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 24వ తేదీలోగా ఓటరుజాబితా, దానిపై అభ్యంతరాలను ఆహ్వానిస్తూ వాటిని పరిశీలించి అర్హులైన ఓటరు జాబితాను ఎన్నికల అధికారికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రకటనను 28వ తేదీను వెలువరిస్తారని పేర్కొన్నారు. ఎన్నికలకు సె ప్టెంబర్ 5న నామినేష్ల స్వీకరణ, 6న నామినేషన్ల పరిశీలన, 7న నామినేషన్ల ఉపసంహరణ, పోటీచేసే అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారని పేర్కొన్నార. సెప్టెంబర్ 14న ఎన్నికలు, 15న ఆఫీస్ బేరర్స్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

'ఇందిరమ్మ బిల్లులు విడుదల చేయాలి'

సుభాష్‌నగర్: జిల్లా వ్యాప్తంగా 33 వేల ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, ఆ బిల్లులను వెంటనే విడుదల చేయాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కె నగేష్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలోని ఇందిరమ్మ కాలనీలలో మౌలిక వసతులు కల్పించలేదని, రోడ్లు, డ్రైనేజీలు, మంచి నీటి వసతి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అర్హులైన నిరుపేలందరికీ డబుల్‌బెడ్ రూంలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

హరితహారంలో చిన్నారుల పాత్ర అభినందనీయం

● 31వ డివిజన్ కార్పొరేటర్ సునీల్‌రావు

గ ణేశ్‌నగర్: భగత్‌నగర్‌లోని నోబుల్ స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హరితహార కార్యక్రమాల్లో చిన్నారులు పాల్గొని మొక్కలు నాటడం అభినందనీయమని కార్పొరేటర్లు వై సునీల్ రావు, చొప్పరి జయశ్రీలు అన్నారు. సోమవారం నోబుల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన హరిత కార్యక్రమాల్లో వారు ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల ఉత్సాహమే హరితహారం సక్సెస్ దిశగా కొనసాగుతుందన్నారు. ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని సూచించారు. మొక్కలు పెరిగితేనే వర్షాలు పడుతాయన్నారు. నోబుల్‌స్కూల్ కరస్పాండెంట్ విమల్‌కుమార్ మాట్లాడుతూ మొక్కలు పెంపకంతోనే జీవరాసుల మనుగడ కొనసాగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీచర్స్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాంస్కృతిక జాతర పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ విడుదల చేస్తున్న డీఎల్‌పీఆర్‌వో కనకయ్య

కరీంనగర్ కల్చరల్: తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ, సంకల్ప స్వచ్ఛంద సంస్థ సేవా సంస్థ ఆధ్వర్యంలో కోహెడ మండల కేంద్రంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పౌరాణిక జానపద సాంస్కృతిక జాతర పోస్టర్‌ను డీపీఆర్‌వో కార్యాలయంలో డీఎల్‌పీఆర్‌వో కనకయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కళాకారులను ప్రోత్సహిస్తుందని, మరుగున పడుతున్న కళలను పరిరక్షించే బాధ్యత అందరిపై ఉందన్నారు. పౌరాణిక జానపదాలు తెలంగాణలో ప్రముఖ కళాకారులు ఈ కళను నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాల ప్రచారంలో కళాకారులు భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు వలస సుభాష్ మాట్లాడుతూ ఈ నెల 3, 4 తేదీల్లో నిర్వహించే ఈ జాతరలో కళాకారులు పాల్గొని విజయవంతం చేయలని అన్నారు. పాల్గొన్న కళాకారులకు భాషా సాంస్కృతికశాఖ ద్వారా సర్టిఫికెట్లు అందించనున్నట్లు పేర్కొన్నారు. చిరుతల రామాయణం, బ్రహ్మంగారి ఆట, ఒగ్గు కథ, చిందు యక్షగానం, కోలాట బృందాలు జాతరలో పాల్గొనాలని కోరారు. కళాకారులకు భోజన సదుపాయం కలదని, రవాణా ఖర్చులను కళాకారులు భరించాలని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ కోతి గోపాల్, డీపీఆర్‌వో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ టి విశ్వేశ్వర రావు, పబ్లిసిటి అసిస్టెంట్ కె రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు గురుకుల డిగ్రీ కళాశాలలు


గురుకుల డిగ్రీ కళాశాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీ వినోద్‌కుమార్

కొత్తపల్లి: నేటి విద్యార్థులు రేపటి తరానికి ఐఏఎస్, ఐపీఎస్‌లుగా ఎదగడానికి గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడానికి కేసీఆర్ ప్రభుత్వం డిగ్రీ గురుకుల విద్యాలయాలను ఏర్పాటు చేస్తు న్నారని ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. సోమ వారం మండలంలోని బొమ్మకల్ గ్రామ శివారులో గల విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురుకుల భవనం ప్రారంభించడానికి కావాల్సిన ఏర్పాట్లను , బిల్డింగ్‌ను ఎంపీ వినోద్ కుమార్‌తో పాటు, జెడ్పీ చైర్ పర్సన్ తుల ఉమ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించడంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 22 గిరిజన డిగ్రీ గురుకుల విద్యాలయాలు ఈ సంవత్సరం నుంచి ప్రారంభించడానికి సన్నద్ధం అవుతున్నదన్నారు. గత పాలకులు విద్యా విధానాన్ని విస్మరించి నాణ్యమైన విద్యను అందించడంలో పూర్తిగా విఫలం అయ్యారని, అందుకోసం కేసీఆర్ అన్ని సౌకర్యాలతో పాటు అనుభవం ఉన్న లెక్చరర్లతో బోధించడానికి నూతన విద్యా విధానాన్ని తీసుకు వచ్చారన్నారు. అందులో భాగంగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకుల విద్యాలయాలను ఏర్పాటు చేశారన్నారు. ఈ గురుకులాలు విద్యార్థులకు ఐఏఎస్, ఐపీఎస్ వంటి వాటికి తర్ఫీదు ఇచ్చే విధంగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఫుడ్ కమిటీ సభ్యుడు ఒరుగంటి ఆనంద్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ అక్బర్ హుస్సేన్, టీఆర్ఎస్ కేవీ ఇన్‌చార్జి ఎల్ రూప్ సింగ్, గ్రంథాలయ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, డీటీ డీవో అంబాజి, గిరిజన నాయకులు భూక్య తిరుపతి నాయక్, విద్యార్థి నేతలు జక్కుల నాగరాజు, పరిజ్, మధుసూధన్‌రెడ్డి, పహాద్, దరావత్ తిరుతి నాయక్, విట్స్ కళాశాల సిబ్బంది వివేకానందరావు, లక్ష్మన్, రాజు పాల్గొన్నారు.


గంగామాతకు వాయినాలు

● సహపంక్తి భోజనాల్లో, పూజల్లో పాల్గొన్న ఎంపీ


గంగామాత ఆలయం ఎదుట ఎంపీ, జడ్పీ చైర్‌పర్సన్

కరీంనగర్ కల్చరల్: జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్ వద్ద మానేరు డ్యాంలోగల గంగామాత ఆలయంలో పట్టణ గంగపుత్ర బెస్త సంఘం ఆధ్వర్యంలో సోమవారం గంగామాతకు వాయినాలు సమర్పించే కార్యక్రమం జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి పసుపు, కుంకుమలు, వస్త్రాలు, ఓడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ముఖ్య అతిథులుగా ఎంపీ వినోద్ కుమాంర్, జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ హాజరై అమ్మ వారి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. వారిని సంఘం పక్షాన ఘనంగా సన్మానించారు. అనంతరం సహపంక్తి భోజనాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దపల్లి రవీందర్, చొప్పరి జయశ్రీవేణు, నాయకులు రవీందర్ రెడ్డి, ఆనంద్, సంఘ అధ్యక్షుడు పెద్దపల్లి దేవేందర్, నాగుల రాజారాం, కనక మోహన్, నరేందర్, నాగుల నరసింహస్వామి, యువజన నాయకుడు పెద్దపల్లి జితేందర్, గడప నాగరాజు, గాండ్ల సత్య నారాయణ, గడప శ్రీకాంత్, దేశవేని గంగాధర్, సత్య నారాయణ, రాంచంద్రం, రాజశేఖర్, నర్సయ్య, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

ఐస్‌స్కేటింగ్ పోటీలకు ప్రజ్వల్ ఎంపిక


పతకంతో ప్రజ్వల్

కరీంనగర్ స్పోర్ట్స్: రష్యాలోని బెలారస్‌లో సెప్టెంబర్‌లో జరిగే అంతర్జాతీయ ఐస్‌స్కేటింగ్ పోటీలకు జిల్లాకు చెందిన సూర ప్రజ్వల్ ఎంపికయ్యాడు. జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్‌లో ఏడవ తరగతి చదువుతున్న ప్రజ్వల్ ఇటీవల జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో విశేష ప్రతిభచాటి పతకం సాధించి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఐస్ స్కేటింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు ఆర్‌కే గుప్తా ఇతని ఎంపికను ఖరారు చేశారు. కాగా ప్రజ్వల్ బెలారస్‌లో సెప్టెంబర్ 4 నుంచి 18వ తేదీ వరకు జరిగే షార్ట్ ట్రాక్ స్పీడ్ స్కేటింగ్ శిక్షణ శిబిరంలో పాల్గొనున్నాడని ఆయన తెలిపారు. ప్రజ్వల్ ఎంపికపై అతని తండ్రి డాక్టర్ ఎస్ రాంచంద్రం హర్షం వ్యక్తం చేశారు.

ఖాదీ వస్త్రాలపై 25 శాతం తగ్గింపు

టవర్‌సర్కిల్: రాఖీ పౌర్ణమి, స్వాతంత్ర్య దినోత్సవం, వినాయక చవితి పండుగల సందర్భంగా మెట్‌పల్లి ఖాదీ గ్రామోద్యోగ్ బండార్‌లో ఆగస్టు 1 నుంచి 31వ తేదీ వరకు 25 శాతం ప్రత్యేక తగ్గింపు ఇవ్వనున్నట్లు మేనేజర్ వి బిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిఒక్కరు ఖాదీని ధరించి నేత కార్మికులకు చేయూతనివ్వాలని కోరారు.

జ్ఞాన సమాజ నిర్మాణమే స్వేరోస్ లక్ష్యం

● స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు రవీందర్

సుభాష్‌నగర్: జ్ఞానసమాజ నిర్మాణమే స్వేరోస్ లక్ష్యమని స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు మేకల రవీందర్ అన్నారు. సోమవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన మూడు నినాదాలలో మొదటి నినాదమైన విద్య అనే నినాదంతో స్వేరోస్ సంస్థ ముందుకెళుతుందన్నారు. ఈ సంస్థ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 249 అంబేద్కర్ విజ్ఞాన మందిరాలు, 36 స్వేరోస్ ఫెల్లో షిప్‌లతో పాటు విద్య వ్యాప్తి సంబంధించిన మరిన్ని కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. తమ సంస్థ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. అలాంటి తమ సంస్థపై కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇక ముందు ఇలాంటి ప్రచారం చేస్తే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందన్నారు. తమ సంస్థ చైర్మన్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో శ్రీనివాస్, వినోద్, వెంకటస్వామి, సుమన్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

హరితహారానికి ఎస్‌బీఐ విరాళం

కరీంనగర్ టౌన్: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమానికి తమవంతు భాగస్వామ్యంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2,02,500 రూపాయలు విరాళంగా అందజేసింది. సోమవారం ఎస్‌బీఐ ఏజీఎం నాగరాజు, కేఆర్‌వీ మూర్తి మున్సిపల్ కమిషనర్ కె శశాంకను నగరపాలక సంస్థ కార్యాలయంలో కలిసి చెక్‌ను అందజేశారు. హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తమవంతుగా సహకారాన్ని అందిస్తామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అకౌంట్స్ ఆఫీసర్ పవన్‌కుమార్, బ్యాంకు ఉద్యోగులు, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ కరాటే పోటీల్లో జిల్లా క్రీడాకరులకు ఏడు పతకాలు



పతకాలతో వేదికపై జిల్లా క్రీడాకారులు

కరీంనగర్ స్పోర్ట్స్: కోల్‌కత్తాలో జూలై 29, 30 తేదీల్లో కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో కరీంనగర్ జిల్లా నుంచి కాంటినెంటల్ షోటోకాన్ కరాటే నేషనల్ అకాడమీ విద్యార్థులు పాల్గొని అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. మొత్తం ఏడు పతకాలను సాధించారు. ఈ పోటీల్లో పాల్గొన్న జిల్లాకు చెందిన జి శ్వేత 19 సంవత్సరాల విభాగంలో రజత పతకం, బి నిఖిలేష్ 11 సంవత్సరాల విభాగంలో రజత పతకం, జి రాహుల్ 12 సంవత్సరాల విభాగంలో కటాలో కాంస్యం, కుమిటిలో బంగారు పతకం, కే పావని 10 సంవత్సరాల విభాగంలో కాంస్య పతకం, టి అనన్య 8 సంవత్సరాల విభాగంలో కాంస్య పతకం, కె సాయిచరణ్ 11 సంవత్సరాల విభాగంలో రజత పతకం సాధించారని సీఎస్‌కేఐ ఇండియా చీఫ్ ఇ శ్రీనివాస్ కోల్‌కత్తా నుంచి తెలిపారు. పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులను అంతర్జాతీయ పోటీల్లో నిర్వాహకులు, కాయ్ అధకారులు ప్రత్యేకంగా అభినందించారని తెలిపారు. ఈ జట్టుకు అంతర్జాతీయ క్రీడాకారిణి ఇ అంజన మేనేజర్‌గా వ్యవహరించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ క్రీడాకారులను సీఎస్‌కేఐ కార్యదర్శి మాడుగుల ప్రవీణ్, కోశాధికారి వంగల శ్రీధర్, తమో కుంగ్‌ఫూ మార్షల్ ఆర్ట్స్ చీఫ్ ఆర్ ప్రసన్నకృష్ణ, అభినందించారు. మంగళవారం ఈ క్రీడాకారులు జిల్లాకు రానున్నారని సీఎస్‌కేఐ కార్యదర్శి మాడుగుల ప్రవీణ్ తెలిపారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.

WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు

హుజూరాబాద్	94404 88640	జమ్మికుంట రూరల్	96768 63889
హుజూరాబాద్ టౌన్	99124 51900	ఇల్లందకుంట	98499 59080
హుజూరాబాద్ రూరల్	85006 02560	శంకరపట్నం	98665 69102
సైదాపూర్	98663 87053	వీణవంక	99487 92768
జమ్మికుంట	99854 78689		

రూ. 90 లక్షలతో హుజూరాబాద్ బస్టాండ్ ఆధునీకరణ

● నెల రోజుల్లో ప్రారంభం కానున్న పనులు

హుజూరాబాద్: హుజూరాబాద్ బస్టాండ్‌ను రూ. 90లక్షలతో ఆధునీకరణ చేయనున్నారు. వారం రోజుల క్రితం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి, రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్‌లు ఆధునీకరణ పనులను శంకుస్థాపన చేశారు. వరంగల్, కరీంనగర్ మధ్యలో ఉన్న హుజూరాబాద్ బస్టాండ్ గతంలో అధ్వాన్నంగా ఉండేది. సీసీ రోడ్లు గుంతలు పడి ఉండడంతో ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. దీనిని గమనించిన మంత్రి ఈటల రాజేందర్ బస్టాండ్ ఆధునీకరణ కోసం నిధులు మంజూరు చేయించారు. ఈ బస్టాండ్‌లో మొత్తం సీసీ రోడ్లు, ప్రయాణీకులు కూర్చేందుకు సీట్ల ఏర్పాటు, మంచినీటి సౌకర్యం, బస్టాండ్‌లో టైల్స్, గార్డెన్, మరుగుదొడ్లు, మూత్రశాలల ఏర్పాటు, బస్టాండ్‌లో కలర్లు వేయడం, పైన డిజైన్ చేయడం లాంటి పనులు చేపడుతారు. ఈ పనుల కోసం టెండర్లను పిలుస్తున్నారు. నెల రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని ఆర్టీసీ అధికారులు తెలుపుతున్నారు. ఈ ఆధునీకరణ పనులు పూర్తయితే మోడల్ బస్టాండ్‌గా


హుజూరాబాద్ ఆర్టీసీ బస్టాండ్

హుజూరాబాద్ కానుంది. ఇప్పటికే హుజూరాబాద్ డిపోకు మంత్రి ఈటల రాజేందర్ 15నూతన బస్సులను తెప్పించారు. మరో రెండు హైటెక్ బస్సులు, ఇంద్ర ఏసీ బస్సు కోసం ప్రతిపాదనలు తయారు చేసిన డిపో మేనేజర్ మంత్రి ఈటలకు అందజేశారు. ఈ బస్సులు కూడా రెండుమూడు నెలల్లో రానున్నట్లు తెలిసింది. ఏదేమైన ఈ బస్టాండ్‌ను ఆధునీకరిస్తే ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యం కలుగనుంది.

● బస్టాండ్‌ను మోడల్‌గా తీర్చదిద్దుతాం
- ధరమ్‌సింగ్, ఆర్టీసీ డిపో మేనేజర్, హుజూరాబాద్



హుజూరాబాద్ బస్టాండ్‌గా మోడల్ తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం. మంత్రి ఈటల రాజేందర్ ఆదేశాల మేరకు బస్టాండ్‌లో ఆధునీకరణ పనులు ప్రారంభిస్తాం. ఇప్పటికే మంత్రి 15నూతన బస్సులను అందించారు. బస్టాండ్‌లో సీసీ రోడ్డు, మంచినీరు, ప్రయాణీకులు కూర్చోవడానికి సీట్లు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, బస్టాండ్‌కు కలర్లు వేయించనున్నాం. మరికొన్ని బస్సులు కావాలని మంత్రి ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లాం.

విద్యార్థులకు నోట్ బుక్కులు, నగదు పంపిణీ

హుజూరాబాద్ రూరల్: మండలంలోని రంగాపూర్ గ్రామంలోని విష్ణుఅనాధాశ్రమంలో విద్యార్థులకు సోమవారం రూ. ఐదు వేల నగదు, నోట్‌బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. వరంగల్ అర్బన్ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన మేడిపల్లి సంజీవ్ కుమారుడు వెంకటేశ్వర బోర్‌వెల్స్ ప్రొప్రైటర్ సిద్ధార్థ చిన్నారులకు రూ. ఐదువేల నగదుతో పాటు నోట్‌బుక్కులు అందించి సేవా దృక్పథాన్ని చాటారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ కార్యదర్శి రాజు, శ్యాంసుందర్, రమేష్, ఆశ్రమం నిర్వాహకులు ప్రభాకర్, రాజ్‌కుమార్, మధుసూధన్‌లు పాల్గొన్నారు.

యువజన సంఘాల సమితి నియోజకవర్గ ఇన్‌చార్జిగా అన్వేష్

హుజూరాబాద్ టౌన్: యువజన సంఘాల సమితి హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన వంతడుపుల అన్వేష్‌ను నియమిస్తూ ఆ సమితి జిల్లా అధ్యక్షులు బంధారపు అజయ్‌కుమార్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈసందర్భంగా అన్వేష్ మాట్లాడుతూ యువజన సఘాల అభివృద్ధికి, సామాజిక సేవ కార్యక్రమాలను ముం దుండి నడిపిస్తానన్నారు.

కులమతాలకతీతంగా కలిసి మెలిసి ఉండాలి

సైదాపూర్: గ్రామాలలో ప్రజలు కులమతాలకతీతంగా కలిసి మెలిసి ఉండాలని సైదాపూర్ తహసీల్దార్ సురేఖ అన్నారు. సోమవారం మండలంలోని ఎలబోతారం గ్రామంలో అధికారులు పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తసీల్దార్ మాట్లాడుతూ గ్రామాలలో అంటరానితనాన్ని రూపుమాపాలన్నారు.ప్రజలు కలిసిమెలిసి ఉన్నప్పుడే సుఖసంతోషాలతో ఉంటారన్నారు. ఒకరినొకరు ధ్వేషించుకోకూడదని అందరు కలిసికట్టుగా ఉండాలన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ స్వరూప, ఎంపీటీసీ మారబోయిన రాజేశ్వరి, కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, వీఆర్వో అనీల్, ఏఎన్ఎం రాణి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నకోమటిపల్లిలో ...

ఇల్లందకుంట: మండలంలోని చిన్నకోమటిపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎంపీడీవో రమేశ్, నయాబ్ తహసీల్దార్ శివశంకరవరప్రసాద్ సివిల్ రైట్స్ డేను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలల్లో కుల,మత భేదాభిప్రాయాలులేకుండా గ్రామభివృద్ధికి అందరూ సహకరించాలని వారు కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మహిపాల్, ఆర్ఐ రాజమధుకర్, వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

స్రవంతిలో ఫ్రెషర్స్ డే హంగామా



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

జమ్మికుంట: పట్టణంలోని స్రవంతి జూనియర్ కళాశాల విద్యార్థులు స్థానిక ఎంపీఆర్ గార్డెన్‌లో ఫ్రెషర్స్ డే వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, ఆట, పాటలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం కరస్పాండెంట్ పుల్లూరి సంపత్‌రావు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు చదువుతో అన్ని రంగాల్లో రాణించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మండల ట్రస్మా అధ్యక్షులు ముసిపట్ల తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాల్ దయాకర్‌రావు, ఎగ్గడి సంపత్, శ్రీనివాస్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

పత్తి పంట నష్టం

వీణవంక: మండలంలోని వల్భాపూర్ గ్రామానికి చెందిన్ల సమ్మయ్యకు సంబంధించిన ఎకరం 20గుంటల పత్తి పంటను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. గ్రామస్థుల కథనం ప్రకారం సమ్మయ్య తన పంట పొలంలో పత్తి వేయగా పూతకు వచ్చిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి సమయంలో పూర్తిగా ధ్వంసం చేశారు. సోమవారం తన పంట పొలం వద్దకు వెళ్లి చూడగా పూర్తిగా ధ్వంసమైనట్లు తెలిపారు. వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

'మీసిల్స్-రూబెల్లా' టీకాపై అవగాహన

వీణవంక: మీసిల్స్-రూబెల్లా టీకాపై సోమవారం అవగాహన కార్యక్రమాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రాజమౌళి అధ్యక్షతన నిర్వహించారు.మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మీసిల్స్-రూబెల్లా టీకాపై ఉపాధ్యాయులకు, ఏఎన్ఎంలకు జిల్లా ట్రైనర్ ప్రతాప్ అవగాహన కల్పించారు. 9నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు గలవారందరికి టీకా వేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 17వ తేదీ నుంచి ఐదు వారాల పాటు ఈ టీకాలు వేయడం జరుగుతుందని, చిన్నారులను గుర్తించి టీకా వేయాలని వారికి సూచించారు. మీసిల్స్ వల్ల కలిగే మరణాలను, రూబెల్లా వల్ల కలిగే అంగవైకల్యాలను నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్ర జయ, ఎంపీడీవో భాస్కర్, డాక్టర్ సురేష్, మాధవి, సాజీద్, సమ్మయ్య పాల్గొన్నారు.

ఇల్లందకుంట: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మీసిల్స్, రూబెల్లా వ్యాధిపై అవగాహన సదస్సును తహసీల్దార్ కస్తూరోజు రమేశ్, ఇల్లందకుంట మెడికల్ ఆఫీసర్ విజయరావుల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏఎన్ఎంలకు సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ మీసిల్స్-రూబెల్లాను ఆగస్టు 17నుంచి సెప్టెంబర్ 30వరకు 9నెలల వయస్సు నుంచి 15నెలల వయస్సు వరకు ఈ టీకా అందించబడునన్నారు. అందుకు గా


కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ట్రైనర్ ప్రతాప్

ను 3312మందిని గుర్తించగా నులి పురుగు నివారణ మందు పంపిణీకి సుమారు 6వేల మందిని గుర్తించినట్లు వారు వెల్లడించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు శ్యామల, ఆనందరాణి, రుద్ర, పీహెచ్‌వో సమ్మయ్యలతో పాటు ఏఎన్ఎం, పాల్గొన్నారు.

సైదాపూర్: అగస్టు 10 నులిపురుగుల దినోత్సవాన్ని, ఆగస్టు 17-25 వరకు నిర్వహించే మీసిల్స్- రూబెల్లా టీకా కార్యక్రమాలపై ఉపాధ్యాయులకు, వైద్య సిబ్బందికి సైదాపూర్ పీహెచ్‌సీలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైధ్యాదికారి డాక్టర్ సుష్మ, ఎంఈవో వెంకట నర్సింహరెడిల్లు వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సూపర్‌వైజర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

బీసీ మోర్చా మండలాధ్యక్షుడిగా శ్రీనివాస్

జమ్మికుంట రూరల్: బీజేపీ అనుబంధ సంస్థ బీసీ మోర్చ మండల నూతన కమిటీని జిల్లా ప్రధానకార్యదర్శి ఆకుల రాజేందర్, బీజేపీ పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్‌ల ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగాతడిగొప్పుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా దీటి రాజు, గోనెభాస్కర్, దయ్యాల తిరుపతి, అప్పాల రవీందర్, ప్రధానకార్యదర్శిగా సర్ధాని రవీందర్, కార్యదర్శిగా బోళ్ల రాజులు ఎన్నికయ్యారు. తమ నియామకానికి కృషి చేసిన నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కరాటేలో సైదాపూర్ విద్యార్థుల ప్రతిభ


నానిని అభినందిస్తున్న ఎంఈవో వెంకటనర్సింహరెడ్డి

సైదాపూర్: ఇటీవల నల్లగొండ జిల్లా ఘట్‌కేషర్ మండలంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో మండలంలోని దుద్దెనపల్లి విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చినట్లు కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ తెలిపారు. మట్టెల నాని ఎబో 15సంవత్సరాల విభాగం బ్లాక్‌బెల్ట్ కేటగిరిలో స్పారింగ్, కటాస్‌లలో గోల్డ్ మెడల్స్ సాధించినట్లు మాస్టర్ తెలిపారు. ప్రతిభ కనపర్చిన విద్యార్థులను జడ్పీటీసీ బిల్లా వెంకట్‌రెడ్డి, ఎంఈవో కేతిరి వెంకటనర్సింహరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు.

కేజీవీల్స్‌పై తహసీల్దార్‌కు వినతి

జమ్మికుంట రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో కేజీవీల్స్ యాజమానులు నిర్లక్ష్యంగా తారు రోడ్డుపై తిప్పుతూ రోడ్డును ధ్వంసం చేస్తున్నారని సామాజిక వేత్త దొగ్గల ప్రకాష్ సోమవారం తహసీల్దార్ బావుసింగ్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. అనంతరం మాట్లాడుతూ కోట్లాది రూపాయలు పెట్టి నిర్మించిన రోడ్లను ఇష్టం వచ్చినట్లు ధ్వంసం చేస్తున్నారని, వారిని గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. అధికారులు స్పందించకుంటే రిలే దీక్షలు చేపడుతానని హెచ్చరించారు.

ఎలుగుబంట్లను రెచ్చగొట్టొద్దు

● ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ముంతాజ్ అలీ

హుజూరాబాద్ టౌన్:హుజూరాబాద్ ఫారెస్ట్ రేంజ్‌లో ఎలుగుబంట్ల సంఖ్య ఉదృతంగా ఉందని వాటిని రెచ్చగొట్టొదని హుజూరాబాద్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మీర్జా ముంతాజ్ అలీ తెలిపారు. సోమవారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ హుజూరాబాద్ రేంజ్‌లో గల హుజూరాబాద్, సైదాపూర్, శంకరపట్నం, జమ్మికుంట, మానకొండూర్ మండలాలలో ఎలుగుబంట్ల సంఖ్య రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల కంటే అధికంగా ఉందన్నారు.ఈప్రాంతంలో గుట్టలు అధికంగా ఉన్నాయనీ, అదే విధంగా సైదాపూర్ మండలం ఆకునూర్, రాయికల్ ప్రాంతంలో 693 హెక్టార్ల ఫారెస్ట్ విస్తీర్ణం ఉందన్నారు. దీంతో ఎలుగుబంట్లు వృద్ధి రోజురోజుకు పెరిగిపోతుందన్నారు. ఆహారం కోసం, దాహార్తి తీర్చుకోవడానికి ఎలుగుబంట్లు మైదాన ప్రాంతాలకు వస్తు ప్రమాదవశాత్తు వ్యవసాయ బావులలో, ఎస్సారెస్పీ కెనాల్‌ల్లో పడుతున్నాయన్నారు. అవి ప్రజలకు ఎలాంటి హాని చేయట్లేదని వాటిని రెచ్చగొడితే గాయపరుస్తాయని తెలిపారు.అలాగే ఈ ప్రాంతంలో అటవీ విస్తీర్ణం పెంపొందించేందుకు 3100 సీడ్ బాల్స్‌ను తయారు చేశామన్నారు. వీటిని ఆకునూర్ ఫారెస్ట్, రెవెన్యూ గుట్టలలో వేస్తామన్నారు. జిల్లా కేంద్రంలోని ఖైదీలతో వెదురు, కానుగ, గుల్ మోహర్, నిద్ర గన్నేరు, వేప, జిట్రేగి గింజలను ఎరువు, పంచగవ్యలతో కలిపి సీడ్ బాల్స్‌గా చేశామన్నారు. వీటితో 50శాతం అటవీ విస్తీర్ణం పెరుగుతుందన్నారు. అలాగే రోడ్లు పూర్తయ్యాక ఇరువైపులా మొక్కలు నాటుతామన్నారు. హరితహారంలో భాగంగా హుజూరాబాద్ రేంజ్‌లో 22నర్సరీలలో 41లక్షల మొక్కలను పెంచుతున్నామన్నారు. ఇప్పటి వరకు 30శాతం మొక్కలను పంపిణీ చేశామన్నారు. ప్రజల నుంచి స్పందన బాగుందన్నారు. ఆయన వెంట ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సంతోష్‌కుమార్ తదితరులున్నారు.

డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య

కరీంనగర్ క్రైం: కరీంనగర్ మండలం దుర్శేడ్ గ్రామానికి చెందిన మద్ది అనూష్(20) అనే డిగ్రీ విద్యార్థిని ఎలుకల మందు తాగి సోమవారం ఆత్మహత్యకు పాల్పడింది. పట్టుకతోనే పోలియో వ్యాధితో బాధపడుతున్న అనూష అనారోగ్యంతో జీవితంపై విరక్తి చెంది ఇంటి వద్ద సోమవారం ఎలుకల మందు తగింది. కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి తండ్రి మద్ది రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపారు.

విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట


విద్యార్థులకు సభ్యతాన్ని అందజేస్తున్న ఎంపీ వినోద్ కుమార్

కరీంనగర్ అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ఎంపీ బి వినోద్ కుమార్ అన్నారు. సోమవారం టీఆర్ఎస్వీ నాయకుడు ఫహద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సభ్యత్వాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రాజకీయాలపై ఆసక్తి చూపాలని, విద్యార్థుల ద్వారానే సమాజం మార్పు చెందుతుందని అన్నారు. ఒక వంతెన కట్టాలంటే మంచి ఇంజనీర్ ఎంత అవసరమో సమజాన్ని గొప్పగా రూపుదిద్దాలంటే ఒక రాజకీయ నాయకుడు అవసరమని అన్నారు. ఆ రాజకీయ నాయకుడు విద్యార్థి దశ నుండే ఎదగాలని, అందరూ టీఆర్ఎస్వీలో సభ్యత్వం తీసుకొని బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ తుల ఉమ, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ అక్బర్ హుస్సేన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, టీఆర్ఎస్వీ జిల్లా ఇంచార్జి ఫరిద్, జిల్లా కో-ఆర్డినేటర్లు పొన్నం అనిల్గౌడ్, ద్యావ మధుసూదన్రెడ్డి, రూప్సింగ్, యూసుఫ్, జక్కుల నాగరాజు, భూక్య తిరుపతినాయక్, మహేష్, వేణు, మణిదీప్, శ్రీను, తేజ, మోహన్, తిరుపతి, అనంతరెడ్డి పాల్గొన్నారు.

నేడు ఎన్వైకే ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్: భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు నెహ్రూ యువ కేంద్రంలో 1 నుంచి 15వ తేదీ వరకు స్వచ్ఛభారత్ పక్షోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఎన్వైకే జిల్లా యూత్ కో ఆర్డినేటర్ ఎన్ఎస్ మనోరంజన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం 10 గంటలకు టెక్నాలజీ ట్రైనింగ్ సెంటర్లో స్వచ్ఛభారత్ సాధించుటలో యువత పాత్ర అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలు నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో హనుమాన్ యూత్ అసోసియేషన్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గలిగిన 18 నుంచి 29 సంవత్సరాల లోపు వయస్సు గల యువజనులు ఇందులో పాల్గొనవచ్చునని తెలిపారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

గణేశ్నగర్: నగరంలో టౌన్-7 సబ్స్టేషన్ ఫీడర్ పరిధిలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు టౌన్ ఎడీఈ ఆపరేషన్ అశోక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కశ్మీర్గడ్డ, ఉమెన్స్ డిగ్రీ కళాశాల ఏరియా, టుటౌన్ పోలీస్ ఏరియా, ముకరంపుర, గీతాభవన్ ఏరియా, రాంనగర్, చేపల మార్కెట్, మంకమ్మతోట, జయరాం హాస్పిటల్, ఎస్బిహెచ్ ఎంఎం తోట, మంకమ్మతోట టీవీ స్టేషన్, డెయిరీ, లక్కీబార్, కుర్మవాడ, సత్యనారాయణ స్వామి టెంపుల్, పీటీసీ ఏరియా,భాగ్యనగర్ ఫీడర్ పరిధిలోని జ్యోతినగర్, సంతోషిమాత టెంపుల్ ఏరియా, భాగ్యనగర్, సంతోష్నగర్, చైతన్యపురి కాలనీ, కిమిస్ట్భవన్ ఏరియా, శివథియేటర్, తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

టీవైఎస్ జిల్లా అధ్యక్షుడిగా సాయిచంద్



శాతవాహన యూనివర్సిటీ: తెలంగాణ యువజన సంఘం (టీవైఎస్) జిల్లా అధ్యక్షుడిగా బోయినిపల్లి సాయిచంద్ని నియమించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆవుల నరేష్, సాయిపవన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నామని తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా బీర్పూర్ వివేక్, ఉపాధ్యక్షులుగా అత్తపురం అజయ్, దేవసాని వెంకటరమణ, కార్యదర్శులుగా సాయికుమార్, సతీష్, కార్యవర్గ సభ్యులుగా వినయ్, శ్రీనివాస్, సతష్, శివసాయి, స్వామి, సుజిత్ తదితరులు ఎంపికైనట్లు పేర్కొన్నారు.

పదవీ విరమణ పొందిన పోలీసులకు సన్మానం


పోలీసులను సన్మానిస్తున్న హుజూరాబాద్ ఏసీపీ రవీందర్రెడ్డి

కరీంనగర్ క్రైం: పోలీసు శాఖలో పదవీ విరమణ పొందిన పోలీసులను సోమవారం హుజురాబాద్ ఏసీపీ ఎం రవీందర్రెడ్డి సన్మానించారు. పదవీ విరమణ పొందిన పోలీసుల కుటుంబ సభ్యులందరినీ ఆహ్వానించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఎస్ఐ ఎస్ లక్ష్మారెడ్డి(కరీంనగర్ రూరల్), ఏఆర్ ఎస్ఐలు ఎండీ ఫయాజొద్దీన్, జె పృథ్వీధర్రావు(సీఏఆర్, కరీంనగర్), హెడ్ కానిస్టేబుళ్లు శ్రీనివాసస్వామి, ఎండీ రహమతుల్లా(సీఏఆర్, కరీంనగర్), డి మొగిలియ్య(సీసీఆర్బీ, కరీంనగర్)లను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. వారికి పెన్షన్ పత్రాలతోపాటు, క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీలో జమ అయిన మొత్తాల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ తుల శ్రీనివాసరావు, గౌస్బాబా, ఆర్ఐ బి గంగాధర్, పోలీసు అధికారుల అసోసియేషన్ అధ్యక్షుడు ఎం సురేందర్, ఉపాధ్యక్షులు, సభ్యులు పండరి, రవి, తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు స్కూల్ బ్యాగుల పంపిణీ

కరీంనగర్ కల్చరల్: శ్రీవెంకటేశ్వర వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం దేశరాజ్పల్లి క్రాస్ రోడ్లోగల ప్రశాంత్ భవన్లోని సెయింట్ ఆన్స్ అర్బన్ బాలబాలికల ఆశ్రమంలోగల అనాథ పిల్లలకు 25 స్కూల్ బ్యాగులు, నూనె, చక్కెర, తదితర పదార్థాలు, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు వి వెంకటేశం, కార్యదర్శి డి సత్యనారాయణ, కోశాధికారి ఎం భూమయ్య, సభ్యులు సుదర్శనం, తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

● బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సింహరాజు

సుభాష్నగర్: చట్టసభల్లో బీసీలకు 52 శాతం రిజర్వేషన్ల సాధనకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ పిలుపుమేరకు ఢిల్లీలో నిర్వహించనున్న ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సింహరాజు కోదండరామ్ పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని ప్రెస్ భవన్లో ఆందోళన కార్యక్రమం పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వంలో మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు తదితర సామాజిక అభివృద్ధి డిమాండ్ల సాధనకు ఆగస్టు 5, 6, 7 తేదీల్లో ఢిల్లీలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీధర్రాజు, కార్యదర్శి ఉప్పు రవీందర్ మాట్లాడుతూ అగ్రవర్ణాల కుట్రల కారణంగా న్యాయం జరగక బీసీలకు నష్టం జరిగిందన్నారు. ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యువజన అధ్యక్షుడు తంగెళ్లపల్లి రాజ్కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షుడు మెతుకు సత్యం, ప్రధాన కార్యదర్శి అల్స భద్రయ్య, కోశాధికారి జగదీశ్వరాచారి, మహిళా అధ్యక్షురాలు రేణుక, యువజన అధ్యక్షుడు రణధీర్సింగ్, నియోజకవర్గ అధ్యక్షుడు వేముల విష్ణుమూర్తి, ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు రవీంద్రచారి, జిల్లా విద్యార్థి కమిటీ కన్వీనర్ వరప్రసాద్, కరీంనగర్ మండల కమిటీ కన్వీనర్ తిరుపతి, వేణు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన


గ్రామస్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

కరీంనగర్ రూరల్: మండలంలోని తీగలగుట్టపల్లి గ్రామంలో సోమవారం నగరానికి చెందిన మ్యాక్స్ క్యూర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామానికి చెందిన 200 మంది శిబిరానికి హాజరై వైద్య పరీక్షలు చేసుకున్నారు. అనంతరం వైద్యులు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుమన్ మాట్లాడారు. వైద్య శిబిరానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తె లిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంగపల్లి మల్లయ్య, వైద్య సిబ్బంది శ్రీకాంత్, వంశీ, దినేష్, సందీప్, రజని, మంజుల పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో హరితహారం

మానకొండూర్: మండలంలోని కొండపల్కల గ్రామంలో సో మవారం ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో హరితహారాన్ని నిర్వహిం చారు. గ్రామంలో వెయ్యి ఖర్జూర మొక్కలు నాటి సంరక్షించాలని తిమ్మాపూర్ ఎక్సైజ్ సీఐ ఇంద్రప్రసాద్ సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొరిమి పితాంబర్, ఎంపీటీసీ జనగాం శంకర్, ఎస్సై శశిధర్, కల్లుగీత సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి మల్యాల రాములు, జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతిగౌడ్ గ్రామస్థులు పాల్గొన్నారు.

రేకుర్తి ఉప సర్పంచ్గా సుదగోని కృష్ణ ఎన్నిక


నియామక పత్రాన్ని అందిస్తున్న ఎన్నికల అధికారి

కొత్తపల్లి: మండలంలోని రేకుర్తి గ్రామ ఉపసర్పంచిగా సుదగోని కృష్ణ ఎన్నికయ్యారు. నాలుగు నెలల కిందట ఉప సర్పంచ్ పదవికి సుదగోని కృష్ణ రాజీ నామా చేశారు. ఆ ఉప సర్పంచ్ స్థానానికి సోమవారం ఎన్నికల అధికారి దేవేందర్ రాజ్ ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మొత్తం 14 మంది వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఇందులో మాజీ ఉప సర్పంచ్ సుదగోని కృష్ణగౌడ్, వార్డు సభ్యురాలు అస్తపురం తిరుమల ఇద్దరూ పోటీకి నిలబడ్డారు. సుదగోని కృష్ణ గౌడ్కు 8వ వార్డు సభ్యుడు దుర్గం మనోహర్ ప్రతిపాదించగా, సయ్యద్ మాజిద్ బలపరిచారు. తిరుమలకు వార్డు సభ్యుడు నరేష్ ప్రతిపాదించగా, ఎదుల్ల లక్ష్మీ బలపరిచారు. ఇద్దరూ పోటీలో ఉండటంతో ఎన్నిక అనివార్యమైంది. దీంతో ఎన్నికల అధికారి చేతులు లేపి ఎన్నుకునే పద్ధతిలో ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికలో సుదగోని కృష్ణ గౌడ్కు ఆయనతో పాటు మరో 8మంది వార్డు సభ్యులు మద్దతు తెలుపగా, అస్తపురం తిరుమలకు ఆమెతో పాటు నలుగురు వార్డు సభ్యులు మద్దతు తెలిపారు. సుదగోని కృష్ణను ఉప సర్పంచ్ గా ప్రకటించి ఆయనకు నియామకపు పత్రాన్ని అందించారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.
WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు

మానకొండూర్	91005 73922
తిమ్మాపూర్	94949 90900
శంకరపట్నం	98665 69102
గన్నేరువరం	94413 92974
చిగురుమామిడి	94402 84269

ఆంధ్రజ్యోతి మానకొండూర్
5★
మంగళవారం 1 ఆగస్టు 2017
మానకొండూర్ । తిమ్మాపూర్ । శంకరపట్నం । గన్నేరువరం । చిగురుమామిడి

చెరువుల పూడికతీత రైతులకు వరం

● ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మానకొండూర్: చెరువుల పూడికతీత కార్యక్రమం రైతులకు వరం లాంటిదని స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అభిప్రాయపడ్డారు. మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో సోమవారం ఆయన మిషన్‌కాకతీయ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చెరువులు, కుంటల పూడికతీత కార్యక్రమం చేపట్టి రైతులకు సాగునీరు అందిస్తుందని తెలిపారు. సమైఖ్యాంధ్ర పాలనలో చెరువులు నిరాదరణకు గురయ్యాయన్నారు. కార్యక్రమంలో భాగంగా పూడికతీత, కట్ట వెడల్పు, మత్తడి, తూముల నిర్మాణం చేపట్టి రెండు పంటలకు సరిపడా నీరు అందిస్తామని చెప్పారు. రైతులు నీటిని పొదుపుగా వాడు


జగ్గయ్యపల్లిలో మిషన్ కాకతీయ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రసమయి

కోవాలని సూచించారు. అనంతరం గ్రామంలోని దుర్గమ్మ దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. లింగాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపాన్ని పరిశీలించారు. ఆగిపోయిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ పాకాల మమత, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లగల్ల నగేష్, ఎంపీడీవో కరక వెంకట్రాం రెడ్డి, టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఎనగందుల సుదర్శన్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు పారునంది కిషన్, నాయకులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్, మాదాసు సంతోష్, వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు గడువు పొడిగింపు

మానకొండూర్: ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం ఆగస్టు 15 వరకు దరఖాస్తు గడువు పొడిగించినట్లు ఎంపీడీవో కరక వెంకట్రాంరెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 2017-18 సంవత్సరానికి గానూ ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరుకు 31 వరకు దరఖాస్తులను ఆహ్వానించిన విషయం తెలిసిందే. కాగా సమయం తక్కువగా ఉండడంతో గడువు పొడించినట్లు ఎంపీడీవో తెలిపారు. మానకొండూర్‌లోని కేడీసీసీకి 10 యూనిట్లు, ఎస్‌బీఐ9, యూబీఐ11, హెచ్‌డీహెఫ్‌సీ పచ్చునూర్‌లో 5, ఎస్‌బీహెచ్ ఊటూర్‌లో 9, టీజీబీ చెంజర్లలో 10, యూబీఐ అన్నారం 9, యూబీఐ వెల్దిలో 10 యూనిట్లు మొత్తం యూనిట్లు 73ను కేటాయించినట్లు తెలిపారు. 21 నుంచి 55 సంవత్సరాల వయస్సు వారు ఆధార్‌కార్డు, కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలను దరఖాస్తులో పొందుపర్చాలని ఆయన కోరారు.

సమ్మర్ ఇంటర్న్‌షిప్ ప్రజెంటేషన్స్ ప్రారంభం

తిమ్మాపూర్: మండల కేంద్రంలోని శ్రీచైతన్య ఎంబీఏ కళాశాల సమావేశ మందిరంలో సోమవారం సమ్మర్ ఇంటర్న్‌షిప్ ప్రజెంటేషన్స్‌ను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన శ్రీచైతన్య విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ బుర్ర మధుసూధన్‌రెడ్డి విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ తరగతి గదిలో నేర్చుకున్న విజ్ఞానాన్ని సమాజంలో అనువర్తింపజేయగలిగే నైపుణ్యాలు ఉన్న యువతకే తమ వృత్తిలో గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఎంబీఏ పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగాలు, వ్యాపారాన్ని ప్రారంభించడానికి వేసవి ప్రాజెక్టు అనుభవాలు ఉపయోగ పడతాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె నీలిమ, విభాగాధిపతి డాక్టర్ నరేందర్, అధ్యాపకుడు రాంనరేష్, హరీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

● విద్యార్థుల సందడి..

శ్రీచైతన్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విభాగం ఏర్పాటు చేసిన వీడ్కోలు ఆమంత్రన్ కార్యక్రమంలో విద్యార్థులు సందడి చేశారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్మన్ ముద్దసాని లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జాతి గర్వ పడే



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి

స్థితికి యువత చేరుకోవాలని ఆకాంక్షించారు. డైరెక్టర్ డాక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సంస్కారాన్ని పెంపొందించుకోవాలని కోరారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా కాలేజ్ టాపర్స్‌కు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ కల్యాణి, పీజీ ప్రిన్సిపాల్ డాక్టర్ నీలిమ, అధ్యాపకురాలు రంజనిలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి పౌరుడు చట్టాన్ని గౌరవించాలి

● ఎస్సై బిల్లా కోటేశ్వర్

గన్నేరువరం: సమాజంలో ప్రతి పౌరుడు చట్టాన్ని గౌరవించాలని ఎస్సై బిల్లా కోటేశ్వర్ అన్నారు. మండలంలోని జంగపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం దేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ చట్ట ప్రకారం నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ బొజ్జ కనకయ్య, ఎంపీటీసీ హన్మండ్ల మల్లేశం, హస్టల్ వార్డెన్ పోగుల రాజు, వీఆర్‌వో శంకర్, తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని ఆముదాలపల్లిలో సర్పంచ్ వెల్దండి శారద అధ్యక్షతన సోమవారం పౌర


సహపంక్తి భోజనాలు చేస్తున్న అధికారులు, వార్డు సభ్యులు


దళిత వాడను సందర్శిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దొంగల విజయ, తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో నరేష్ ఆనంద్ మాట్లాడారు. పేదరిక నిర్మూలన, ఆర్థిక విధానాలపై వివరించారు. గ్రామంలోని పాఠశాలను పరిశీలించి మధ్యాహ్న భోజన వంటకాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని దళిత వాడలను పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మొగిలి, ఎంఈవో శ్రీనివాస్, ఎంపీటీసీ ఓదెలు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ రమణ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్: మండలంలోని మన్నెంపల్లి గ్రామ ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ బూడిద ప్రేమలత మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. కులం, వర్గం అనే బేధాభిప్రాయాలు లేకుండా అందరూ కలిసి మెలసి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, గ్రామ సర్పంచ్ గడ్డం సుగుణ, పంచాయతీ సెక్రటరీ లచ్చయ్య, ఏఈఆర్‌డబ్ల్యూఎస్ కృష్ణస్వామి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: మండలంలోని రామంచలో పౌర హక్కుల దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ అంటరాని తనం రూపు మాపడం లేదన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ గడ్డం సుధాకర్, జడ్పీటీసీ వీరమల్ల చంద్రయ్య, ఎంపీడీవో ఖాజామోహిద్దిన్, ఏవో రంజిత్‌రెడ్డి, ఎంఈవో విజయలక్ష్మి, ఏఎస్సై వెంకటేశ్వర్లు, సర్పంచ్ తిరుపతిరావు, ఉప సర్పంచ్ శ్రీనివాస్, అంబేద్కర్ సంఘాల నాయకులు కాత మల్లయ్య, పైస మల్లయ్య, సిద్దెంకి రాయమల్లు తదితరులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ గడ్డం సుధాకర్

విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు



టూత్ పెస్టు బ్రెస్‌లను పంపిణీ చేస్తున్న డాక్టర్ లేఖక్, ప్రియదర్శిని

తిమ్మాపూర్: వుప్పల డెంటల్ హాస్పిటల్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో అల్గునూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించారు. జోగయ్యపల్లి పాఠశాలలో పని చేస్తున్న నిర్మల కుమారుడు, కోడలు డాక్టర్ లేఖక్, డాక్టర్ ప్రియదర్శిని ఆధ్వర్యంలో దంత పరిరక్షణపై విద్యార్థులకు వివరించారు. విద్యార్థులందరికీ పేస్టులు, బ్రష్‌లు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చిందం కిష్టయ్య, ఎంఈవో లక్ష్మణ్‌రావు, ఎంపీటీసీ అంజయ్య, ప్రధానోపాధ్యాయుడు దాసరి శ్రీదర్ పాల్గొన్నారు.

సిరిసిల్లకు తరలిన నాయకులు

గన్నేరువరం: మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు లోక్ సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ నేరేళ్ల బాధితుల పరామర్శకు మద్దతుగా సిరిసిల్లకు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తీగల మోహన్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సీహెచ్ రవీందర్ రెడ్డి, బీసీసెల్ ఉపాధ్యక్షుడు గంప వెంకన్న, నాయకులు సంగు దేవయ్య, చిట్కూరి అనంతరెడ్డి, గూడూరి సురేష్, మహేశ్, మహేందర్, హరీష్, అనిల్, ప్రశాంత్, సిరి తదితరులు పాల్గొన్నారు.

ఏకపక్షంగా కట్టు కాలువ తవ్వకం పనులు

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ గ్రామశివారులోని కట్టు కాలువ తవ్వకం పనులు ఏకపక్షంగా కొనసాగుతున్నాయని రైతు సమ్మయ్య ఆరోపించారు. సోమవారం జేసీబీ యంత్రంతో వరి చేనులో మట్టిని తొలగించడాన్ని ఆయన అడ్డుకున్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పనులు కొనసాగుతున్నాయని నక్షా ప్రకారం పనులు చేయాలని డిమాండ్ చేశారు. సదరు కాంట్రాక్టర్ ప్రభుత్వ ఉద్యోగులతో కుమ్మక్కయ్యారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల మేరకే తవ్వకం చేపట్టాలని డిమాండ్ చేశారు.


తవ్వకం పనులు చూపెడుతున్న రైతు

ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో హరితహారం

మానకొండూర్: మండలంలోని కొండపల్కల గ్రామంలో సోమవారం ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో హరితహారాన్ని నిర్వహించారు. గ్రామంలో వెయ్యి ఖర్జూర మొక్కలు నాటి సంరక్షించాలని తిమ్మాపూర్ ఎక్సైజ్ సీఐ ఇంద్రప్రసాద్ సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొరిమి పితాంబర్, ఎంపీటీసీ జనగాం శంకర్, ఉపసర్పంచ్ నల్లగొండ కొమురెల్లి, ఎస్సై శశిధర్, కల్లుగీత సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి మల్యాల రాములు, జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతిగౌడ్ గ్రామస్థులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: అడవులను నరికివేయడం వల్ల వాతావరణ కాలుష్యం పెరిగి మానవజాతి మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదముందని ఎంపీపీ తాడూరి కిష్టయ్య అన్నారు. మండలంలోని రామంచలెలో సోమవారం హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వీరమల్ల చంద్రయ్య, తహసీల్దార్ గడ్డం సుధాకర్, ఎంపీడీవో ఖాజామోహినొద్దీన్ ఎంఈవో విజయలక్ష్మి, ఏవో రంజిత్‌రెడ్డి, సర్పంచ్ తిరుపతిరావు, ఉప సర్పంచ్ శ్రీనివాస్, ఏపీవో లళితకుమారి, గ్రామస్థులు పాల్గొన్నారు.

భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో పూజలు

శంకరపట్నం: మండలంలోని చింతలపల్లిలో గల భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం భక్తుల శివసహస్ర నామాలతో మార్మోగింది. లలితా విష్ణు పారాయణం పఠనం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సదయ్య, భక్తులు పాల్గొన్నారు.

'కాంట్రాక్టు' జీవితాల్లో వెలుగులు

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1,005 పోస్టుల క్రమబద్ధీకరణ
- విద్యార్హతల ప్రామాణికంగా గ్రేడ్
- ఆనందోత్సహాల్లో మునిగి తెలుతున్న సిబ్బంది

గణేశ్‌నగర్: సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సమస్య పరిష్కారంకావడంతో కుటుంబానికి భరోసా ఉద్యోగానికి భద్రత కలిసి వచ్చింది. కాంట్రాక్టు క్రమబద్ధీకరణతో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాల్లో విరజిమ్ముతున్న విద్యుత్ వెలుగులు కష్టపడ్డ పనికి ఫలితందక్కిందని ఆనందం వ్యక్తంచేస్తున్నారు. 20,903 మంది ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను ఆశాఖలో విలీనం చేయడంతో కరీంనగర్ ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 1,005 మంది ఉద్యోగులు క్రమబద్ధీకరణకు నోచుకోవడంతో వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

● ఉమ్మడి జిల్లాలో 1005 పోస్టులు క్రమబద్ధీకరణ...

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో 1,005 ఉద్యోగాలను అందులో ఉద్యోగుల విద్యార్హతలను ప్రామాణికంగా తీసుకొని నాలుగు గ్రేడ్లుగా విభజించి గ్రేడ్-1 ఉన్నత నైపుణ్యం గలవారు, గ్రేడ్-2 నైపుణ్యం గలవారు, గ్రేడ్-3 స్వల్ప నైపుణ్యం, గ్రేడ్-4 నైపుణ్యం లేని వారీగా విలీనం చేశారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పెద్దపల్లి జిల్లాలో మొత్తం 270 పోస్టులు క్రమబద్ధీకరించగాఅందులో మంథని డివిజన్‌లో 131 పోస్టులకుగాను సబ్‌స్టేషన్ ఆపరేటర్లుగా 104 మందిని కంప్యూటర్ ఆపరేటర్లుగా ఆరుగురిని మిగితా వారిని వాచ్‌మెన్లుగా పోస్టింగ్ ఆర్డర్లు అందజేశారు. పెద్దపల్లి డి విజన్‌లో 141 పోస్టులకు గాను 112 సబ్‌స్టేషన్ ఆపరేటర్లుగాముగ్గురు కంప్యూటర్ ఆపరేటర్లుగా, మిగిలిన వారు వాచ్‌మెన్లుగా పోస్టింగ్ ఆర్డర్లు అందజేశారు. కరీంనగర్ జిల్లాలో మొత్తం 258 పోస్టులను క్రమబద్దీకరించగా 214 మంది సబ్‌స్టేషన్ ఆపరేటర్లుగా ఏడుగురిని కంప్యూటర్ ఆపరేటర్లగా మిగితా మందిని వాచ్‌మెన్లుకు పోస్టింగ్ ఆర్డర్స్ అందజేశారు. హుస్నాబాద్‌లో 52 పోస్టులు క్రమబద్ధీకరించగా 40 పోస్టులు సబ్‌స్టేషన్ ఆపరేటర్లుకు, ముగ్గురు కంప్యూటర్ ఆపరేటర్లు, తొమ్మిదిమంది వాచ్‌మెన్లు, ఆఫీస్ సబార్డినెంట్‌లకు పోస్టింగ్ ఆర్డర్స్ అందజేశారు. హుజురాబాద్ డివిజన్‌లో 120 పోస్టులకు గాను కంప్యూటర్ పోస్టులు ఐదు, సబ్‌స్టేషన్ సిబ్బంది 104 మందిని మిగతా పోస్టులు వాచ్‌మెన్లుగా పోస్టింగ్ ఆర్డర్స్ అందజేశారు. జగిత్యాల జిల్లాలో 265 పోస్టులను క్రమబద్ధీకరించగా 233 మంది సబ్‌స్టేషన్ ఆపరేటర్లగా, 8 మందికంప్యూటర్ ఆపరేటర్లుగా,మిగిలినవారు వాచ్‌మెన్లుగా, ఆఫీస్ సబార్డినెంట్‌గా పోస్టింగ్ ఆర్డర్స్‌ను అందుకున్నారు.

● శ్రమకు ఫలితం దక్కింది...

సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులందరికీ ప్రభుత్వ కానుకగా ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేసింది. ప్రస్తుతం 12 వేల వరకు వేతనాలు పొందుతున్నా ఉద్యోగ భద్రత లేకపోవడంతో ఆపరేటర్లు, లైన్‌మెన్లు, వాచ్‌మెన్లు అనేక ఇబ్బందులకు గురైనారు.ఉద్యోగాల క్రమబద్ధీకరణతో పని దగ్గా వేతనంతో పాటు ఉద్యోగభద్రత కల్పించారు. గ్రేడ్‌ల వారీగా ఉద్యోగులకు కొత్త స్కేల్‌ను గ్రేడ్-1కు 12,155 రూపాయలు నుంచి రూ. 16,550 వరకు, గ్రేడ్-2 వారికి రూ. 9,535 నుంచి రూ. 14,975 వరకు, గ్రేడ్-3కి 7,505 రూపాయల నుంచి రూ.11,055 వరకు, గ్రేడ్-4కు రూ.6,175 నుంచి 8,255 రూపాయల వరకు పేస్కేల్ ప్రకటించారు.భవిష్యత్తులో వేతనాల పెంపుతో పాటు పదోన్నతులు వస్తాయని ఆశాభావాన్ని సిబ్బంది వ్యక్తం చేశారు.

● రెండు రోజులుగా విద్యుత్ శాఖల్లో సందడి...

ముఖ్యమంత్రి కేసీఆర్ ఉత్తర్వులు వెలువరించినప్పటి నుంచి విద్యుత్ శాఖ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల్లో సంబరాలు మొదలైనాయి. రెండు రోజులుగా పోస్టింగ్ ఆర్డర్లు తీసుకున్నకాంట్రాక్టు ఉద్యోగులు, వారికుటుంబంలో విద్యుత్ వెలుగుల్లో సంబరాలు ఘనంగా చేసుకుంటున్నారు.

● ప్రభుత్వానికి రుణపడి ఉంటాం...

- పి రమ్యకృష్ణ, కంప్యూటర్ ఆపరేటర్



ఇన్ని రోజుల నిరీక్షణకు తెరపడింది. చాలా ఆనందంగా ఉంది. కాంట్రాక్టు ఉద్యోగిగా ఏడు సంవత్స రాలుగా ఎస్ఈ కార్యాలయంలో పనిచేస్తున్నాం. మా సమస్యలు అర్థం చేసుకొని ఉద్యోగులను క్రమబద్దీకరించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మేం అంత రుణపడి ఉంటాం. చాలా ఆనందంగా ఉంది.

● 12 సంవత్సరాలు పని చేస్తున్నా..

- ఎం వీణ, కంప్యూటర్ ఆపరేటర్



ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవడం మాకుటుంబాల్లో వెలుగులు నింపింది. ఈ ఆనందం మా కుటుంబ సభ్యులు, తోటి ఉద్యోగులతో పంచుకుంటున్నాం. ఉద్యోగుల క్రమబద్దీకరించాలంటూ ప్రకటనచేసి పండుగ వాతావరణం తెచ్చిన కేసీఆర్‌కు కృతజ్ఞతలు.

● కేసీఆర్ ఇచ్చిన వరాలే క్రమబద్ధీకరణ...

- వి రమాదేవి, ఉద్యోగిని



13 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న రోజు రానే వచ్చింది. ఏకంగా 20,903 కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ ఇచ్చిన కురిపించిన వరాల జల్లుతో ప్రతి ఇంటా పండుగ వెలుగులు విరిజిమ్ముతున్నాయి. రాఖీ పండుగ ముందు ఇచ్చినకనుకాలతో ఉద్యోగులు సంబరాల్లో ఉన్నాం. ఆనందంగా ఉంది.

● ఉద్యోగుల్లో కేసీఆర్ వెలుగులు నింపారు...

- బండారి మారుతి, తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు



సీఎంవిద్యుత్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుతూ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల్లో వెలుగులు నింపారు. కేసీఆర్‌కువిద్యుత్ ఉద్యోగుల సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.

● ఇప్పుడే నిజమైన ఆనందం...

- శ్రీనివాస్, సబ్‌స్టేషన్ ఆపరేటర్



ఉద్యోగంక్రమబద్ధీకరణతో మాటల్లో చెప్పలేని ఆనందంగా ఉంది. 10 సంవత్సరాలుగా సబ్‌స్టేషన్‌లలో ఆపరేటర్‌గా పనిచేస్తున్నాను. ఉద్యోగ పర్మినెంట్ అవుతుందని అనుకోలేదు. నమ్మకం ఉండేది. ఇప్పుడే నిజమైన ఆనందంగా ఉంది.

● ఉద్యోగం క్రమబద్ధీకరణ సంతోషంగా ఉంది...

- జి శివనాయక్, సబ్‌స్టేషన్ ఆపరేటర్



మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్న నాకు ఉద్యోగం క్రమబద్దీకరించడ ఆనందంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు రుణపడి ఉండాలి. బడుగు, బలహీన వర్గాల కోసం ప్రభుత్వం చేపట్టే పథకాలు ప్రతి ఒక్కరికి చేరుతున్నాయి.

● ఉద్యోగుల క్రమబద్ధీకరణ...

యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మ పద్మారెడ్డి



విద్యుత్ ఉద్యోగుల క్రమబద్ధీకరణతో ఎన్నో కుటుంబాలకు ప్రభుత్వం భరోసా కల్పించిందని చెప్పవచ్చు.ఉద్యమాలు చేసిన ఆనందం ఇప్పుడు మరింత రెట్టింపు అయ్యింది. సీఎం 1104 యూ నియన్ పక్షానకృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.పోస్టింగ్ ఆర్డర్స్ కాపీలు అందుకున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.

● ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆర్డర్ కాపీలు అందజేశాం...

- ఎస్ఈ మాధవరావు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 20,903 ఉద్యోగులను క్రమబద్దీకరిస్తూ చేసిన ఉత్తర్వుల ప్రకారం సీఎండీ ఆదేశాల మేరకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1005 పోస్టులకు పోస్టింగ్ ఆర్డర్స్ అందజేశాం. ప్రతి ఒక్కరు బాధ్యతగా పని చేసి విద్యుత్ సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాట నిలబెట్టాలి. పోస్టింగ్ ఆర్డర్స్ తీసుకున్న ఉద్యో గులకు శుభాకాంక్షలు.

ఆపరేషన్ ముస్కాన్‌లో
165 మంది బాలుర చేరదీత

కరీంనగర్ క్రైం : ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 165 మంది బాలురను చేరదీశామని బాలల సంక్షేమ సమితి చైర్మన్ జి కొమురయ్య తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ, మహిళా శిశు సంక్షేమశాఖ, డీసీపీయూ, కార్మికశాఖ, చైల్డ్‌లైన్, ఇతర ఎన్‌జీవోలతో కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని హోటల్స్, దాబా, మెకానిక్ షాపుల్లో పనిచేస్తున్న బాల కార్మికులను, బడి మానేసిన పిల్లలను, భిక్షటన చేసే బాలురను గుర్తించి వారిని అక్కడి నుండి బాలుర సంక్షేమ సమితి కార్యాలయానికి తరలించి బాలుర తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు. బాల కార్మికులను పనిలో పెట్టుకొని 2016 బాలకార్మిక చట్టం, న్యాయ చట్టం ప్రకారం జైలుశిక్ష, 50వేల జరిమానా ఉంటుందని పేర్కొన్నారు.

సుజాత రెడ్డి, మరో ఇద్దరిపై కేసు నమోదు

కరీంనగర్ క్రైం : హైదరాబాద్‌కు చెందిన వంగల రజని తన భర్తతో ఉన్న వివాదాన్ని పరిష్కరిస్తానని నమ్మబలికి లక్షా రెండు వేల రూపాయలు తీసుకొని మోసం చేశారని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కనపర్తి రాజ్‌కుమార్, బీజేపీ నాయకురాలు పోతుగంటి సుజాతరెడ్డి, ఆమె భర్త వెంకట్ రెడ్డిలపై కరీంనగర్ ఒకటవ ఠాణా పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వంగల రజని తన భర్తతో ఉన్న వివాదంపై కోర్టులో కేసు నడుస్తుండగా ఆ వివాదాలను పరిష్కరిస్తామని చెప్పి తన వద్ద 80 వేల రూపాయలు ఒకసారి, మరోసారి 22 వేల రూపాయలు బ్యాంకు ఖాతాలో జమ చేశానని బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. దీంతో చీటింగ్, బెదిరింపుల కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలి

● జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయుటకు అవసరమైన భూ సేకరణ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశమందిరంలో భూసేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవెల్లి, ఎడమ కాలువ, కుడి కాలువల నిర్మాణాలకు అవసరమైన భూమిని వెంటనే సర్వే చేసి అంచనాలు సమర్పించాలని ఆదేశించారు. చిగురుమామిడి మండలంలో వారం రోజుల్లో పూర్తి చేసి సబ్ డివిజన్ వారిగా సమర్పించాలని ఆదేశించారు. గన్నేరువరం ఎడమ కాలువ కింద మాదాపూర్, హన్మాజిపల్లా, జంగపల్లిలో సర్వే పూర్తి చేసి 150 జీవో ప్రకారం నోటీసు జారీ చేయాలని అన్నారు. వచ్చునూరుకు సంబంధించి ఫారం-డి ఇవ్వాలని సూచించారు. అవసరమైన చోట లైసెన్స్‌డ్ సర్వేయర్లను ఉపయోగించుకొని సర్వే పనులను వేగవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ బద్రి శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి ఆయేషా మస్రత్ ఖానం, ఆర్డీవో రాజాగౌడ్, జిల్లా అటవీ అధికారి శ్రీనివాస్, ఇరిగేషన్ ఇంజనీర్లు, పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను ఆక్రమించినవారిపై కఠిన చర్యలు

● జాయింట్ కలెక్టర్ బద్రి శ్రీనివాస్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించుకున్న వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ బద్రి శ్రీనివాస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కరీంనగర్ మండలం బొమ్మకల్ గ్రామం నుంచి శంకర్ మాట్లాడుతూ 20 గుంటల ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకొని ఖనీలు పాతారని ఫిర్యాదు చేశారు.వెంటనే తహసీల్దార్‌ను వెళ్లి తనిఖీ చేసి రిపోర్టు సమర్పించాలని జేసీ ఆదేశించారు. భగత్‌నగర్ నుంచి రాజు మాట్లాడుతూ ఖాళీ స్థలాలను గుడిసెలకు అద్దెకు ఇస్తున్నారని దాని ద్వారా పక్క భవనాల వారికి పందులు, పిచ్చి మొక్కలు, మరుగునీరు, అపరిశుభ్ర పరిసరాలతో ఇబ్బందులు పడుతున్నామని తెలుపగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అదనపు కమిషనర్‌ను జేసీ ఆదేశించారు. హుజూరాబాద్ నుంచి శ్రీనివాస్ మాట్లాడుతూ హుజూరాబాద్‌లో 20 మినరల్ వాటర్ ప్లాంట్‌లున్నాయనినాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని తని ఖీలు నిర్వహించాలని కోరగా సంబంధిత అధికారులతో తనిఖీలు చేయిస్తామని తెలిపారు. కరీంనగర్ నుంచి తిరుపతి మాట్లాడుతూ పీజీ వరకు చదివా నని అంగవిక లాంగుడనని అనాథాశ్రమంలో ఉంటు న్నానని తనకేదైనా ఉద్యోగం కల్పించాలని కోరగా వారధి ద్వారా తగిన ఉద్యోగ ఖాళీలు ఉన్నప్పుడు దరఖాస్తు పరిశీలించి ఎంపిక చేస్తామని జేసీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఆయేషా మస్రత్ ఖానం, రెవెన్యూ డివిజనల్ అధికారి రాజాగౌడ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలి...

ప్రతి రోజు కలెక్టరేట్‌కు ఎందరో ప్రజలు వివిధ కార్యాలయాలకు పనులపై కలెక్టరేట్‌కు వస్తుంటారని కలెక్టరేట్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ఉద్యోగుస్తులపైన ఉందని జాయింట్ కలెక్టర్ బద్రి శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరం జిల్లా అధికారులతో కలెక్టరేట్ పరిశుభ్రతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్‌లోని అన్ని కార్యాలయాలలో డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేసుకోవాలని చిత్తు కాగితాలు, చెత్త టీ గ్లాసులు డస్ట్‌బిన్‌లో వేసుకోవాలని రోజుకు ఒకసారి డస్ట్‌బిన్‌లోని చెత్తను కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన చెత్త కలెక్టింగ్ పాయింట్‌లో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఆయష మస్రత్ ఖానం, సీపీఓ సుబ్బరావు, ఆర్డీఓ రాజాగౌడ్, కలెక్టరేట్ ఏవో రవీందర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ బద్రి శ్రీనివాస్

మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు

- ‘ఖని’లో రెండు ముఠాల అరెస్టు
- రామగుండం సీపీ విక్రమ్‌జిత్ దుగ్గల్ వెల్లడి

గోదావరిఖని: డబ్బుల ఆశతో మోసాలకు పాల్పడుతున్న రెండు ముఠాలను సోమవారం రామగుండం పోలీసు కమిషనర్ విక్రమ్‌జీత్ దుగ్గల్ అరెస్టు చూపారు. రద్దు అయిన పాతనోట్ల మార్పిడి చేయడానికి ప్రయత్నిస్తున్న ఆరుగురిని అరెస్టు చేసి వారి వద్ద రూ.35.74లక్షల పాతనోట్లతో పాటు ఒక బొలేరో వాహనాన్నిస్వాధీనం చేసుకున్నట్టు,వీటివిలువ రూ.40 లక్షల ఉంటుందన్నారు. అలాగే రూ.40 లక్షల విలువ చేసే పంచలోహ విగ్రహాల దొంగల ముఠాను కూడా అరెస్టు చూపారు.

గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో సీపీ విక్రమ్‌జీత్‌దుగ్గల్ ముఠాల అరెస్టు వివరాలను వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారంనకు చెందిన గాగిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి తన బంధువు హైదరాబాద్ నివాసి అయిన చిట్టి ఉదయ్‌కుమార్‌కు ఎవరైనా పాత నోట్లు తీసుకువస్తే వాటిని మార్చి కొత్తనోట్లు ఇస్తామని చెప్పాడు. దీంతో ఉదయ్‌కుమార్ తన స్నేహితుడైన కాంత ప్రకాష్‌కు విషయం చెప్పడంతో, ప్రకాష్ చిత్తూరు జిల్లాలోని మదనెపల్లిలో ఉండే తన స్నేహితుడు చింతల హర్షవర్ధన్‌కు ఎన్‌ఆర్‌ఐ కోటా కింద పాతనోట్లు మార్పిడి చేయడానికి అవకాశం ఉందని తెలిపాడు. దీంతో హర్షవర్ధన్ తన వద్ద ఉన్న రూ.25లక్షల విలువైన పాత నోట్లను తీసుకుని హైదరాబాద్‌కు వచ్చాడు. అక్కడ ప్రకాష్ తన వద్ద ఉన్న రూ.5లక్షల విలువైన పాతనోట్లు, మరో మిత్రుడు సందీప్ తన వద్ద ఉన్న రూ.5.76లక్షలు, మొత్తం రూ.35.76లక్షల పాతనోట్లతో ఉదయ్‌కుమార్‌తో కలిసి బొలేరో వాహనంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి వచ్చారు. వీరు ఎన్‌టీపీసీలోని ఒక లాడ్జిలో రూము తీసుకున్నారు. లాడ్జి వద్దకు గాగిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, మాదాసు రవీందర్ రావడంతో పాతనోట్లు తీసుకువచ్చిన హర్షవర్ధన్, కాంత ప్రకాష్, సందీప్, ఉదయ్‌కుమార్‌లు నోట్ల మార్పిడికి ప్రయత్నిస్తుండగా సమాచారం మేరకు రామగుండం సీఐ వాసుదేవరావు ఈ ముఠా సభ్యులను పట్టుకున్నట్టు తెలిపారు. విచారణలో పాత నోట్ల ను కమీషన్‌మీద మార్పిడి చేస్తున్నట్టు నిందితులు అంగీకరించారని వివరించారు.నిందితుల నుంచి రూ.35.76 లక్షల విలువైన పాత నోట్లు, వారు ప్రయాణించిన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు.


ముఠాల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న సీపీ విక్రమ్‌జీత్ దుగ్గల్

అదేవిధంగా గోదావరిఖనిలో పంచలోహ విగ్రహాలను అమ్మడానికి ప్రయత్నిస్తున్న ముగ్గురు ముఠా సభ్యులను వన్‌టౌన్ సీఐ గజ్జి కృష్ణ అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన అన్నల్‌దాస్ విజయ్ అక్కడ ఒక ప్రైవేట్ ఫైనాన్స్‌లో పనిచేస్తున్నాడని, అతనికి గోదావరిఖనికి చెందిన ఆటో డ్రైవర్ దాసరి రామస్వామికి పరిచయస్తుడు కావడంతో విజయ్ తన వద్ద దగ్గర రూ.20లక్షల విలువ చేసే రెండు పంచలోహ బుద్ధుని విగ్రహాలు ఉన్నాయని, వాటిని అమ్మిపెట్టాలని కోరాడు.దీంతో రామస్వామి తనకు పరిచయం ఉన్న బస్టాండ్ కాలనీకి చెందిన సింగరేణి మెడికల్ అన్‌ఫిట్ ఉద్యోగికి నీలం తిరుపతికి విషయం చెప్పాడు. విగ్రహాలను అమ్మిపెడితే కమీషన్ వస్తుందని చెప్పడంతో విగ్రహాలు అమ్మేందుకు తిరుపతి అంగీకరించాడు. దీంతో విజయ్ ఒక పంచలోహ బుద్ధ విగ్రహాన్ని రామస్వామితో కలిసి నీలం తిరుపతికి ఇచ్చాడు. ఇంట్లో అమ్మకానికిసిద్ధంగా ఉన్న విషయం తెలుసుకున్న పోలీసులు తిరుపతి ఇంటి వద్ద తిరుపతితో పాటురామస్వామిని అదుపులోకి తీసుకుని విచారించడంతో పాటు హైదరాబాద్‌కు వెళ్లి విజయ్‌కుమార్‌ను అరెస్టు చేసినట్టు సీపీ తెలిపారు. ముగ్గురు నిందితుల నుంచి రెండు పురాతన పంచలోహ విగ్రహాలను స్వాధీనం చేసుకున్నట్టు పేర్కొన్నారు.వీటి విలువ రూ.40లక్షలు ఉంటాయని తెలిపారు. ఎవరైనా ఇలాంటి మోసం చేయడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటున్నామని సీపీ హెచ్చరించారు. సమావేశంలో పెద్దపల్లి డీసీపీ కర్ర విజేందర్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ అపూర్వరావు, వన్‌టౌన్ సీఐ గజ్జి కృష్ణ, ఎన్టీపీసీ ఎస్ఐ చంద్రకుమార్ పాల్గొన్నారు.


స్వాధీనం చేసుకున్న పాతనోట్లు, పంచలోహ విగ్రహాలు

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

కాల్వశ్రీరాంపూర్: అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘట న కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లిలో చోటుచేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు చెప్పిన వివరాల ప్రకారం.. పత్తి స్వామిరెడ్డి(57)తనకున్న వ్యవసాయ భూమిలో రెండు ఎకరాల పొలం వేశాడు. వర్షాలు సరిగా లేని కారణంగా సాగునీరు అందక పొలం ఎండిపోతున్నది. వ్యవసాయసాగు, కుటుంబ అవసరాల రీత్యా స్వామిరెడ్డికి రూ.4 లక్షల వరకు అప్పు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సోమవారం నీరులేక పొ లం ఎండిపోవడంతో మనస్తాపానికి గురై ఇంటికి తిరిగి వచ్చాడు. పొలం ఎండిపోవడం, అప్పులు తీరవనే మనస్తాపంతో ఇంట్లో పురుగుల మందు తాగాడు. గమనించిన స్వామిరెడ్డి భార్య కేకలు వేయడంతో చుట్టు పక్కలవారు సుల్తానాబాద్‌కు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ధాన్య వ్యాపారి అరెస్టు

ఓదెల: రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి, వారికి మోసం చేసిన సంఘటనలో సిద్దిపేట జిల్లా వాసి పోలీసులకు పట్టుబడ్డాడు. మండలంలోని నాంసానిపల్లి, కాల్వశ్రీరాంపూర్ మండలంలోని అమాయక రైతులను మోసం చేసి పరారీలో ఉన్న పేరాల తిరుపతిరావును అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. సిద్దిపేట జిల్లా దర్గాపల్లికి చెందిన తిరుపతిరావు నాంసానిపల్లి, కాల్వశ్రీరాంపూర్ మండలంలో సుమారు రూ.65 లక్షల విలువ చేసేధాన్యాన్ని తూకం వేసుకొని తీసుకెళ్లాడు. వ్యాపారి రాకపోవడంతో మోసానికి గురైనట్లు గుర్తించిన రైతులు పోలీసులను ఆశ్రయించడంతో ధాన్య వ్యాపారి మోసం బహిర్గతమైంది. గతంలో ఇతని బావ రైతులను మోసం చేయడంతో కేసు నమోదు చేయడం జరిగిందని, ఇప్పుడు తిరుపతి రావు కూడా రైతులను నట్టేటముంచుతున్నాడని ఎస్ఐ తెలిపారు.ప్రస్తుతం నాంసానిపల్లి రైతులకు రూ.14 లక్ష లు రావాల్సి ఉందని ఎస్ఐ తెలిపారు.

పుస్తెలతాడు అపహరించిన కేసులో ఒకరికి మూడేళ్ల జైలు శిక్ష

జగిత్యాల టౌన్ : మహిళ మెడలోంచి పుస్తెల తాడును అపహరించిన కేసులో ఒకరికి మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధిస్తూ జగిత్యాల కోర్టు ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి ఎస్. మధు సోమవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. జగిత్యాల మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన చింతనూరి భీంరావు వ్యవసాయ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. భీంరావు వద్ద ఇదే గ్రామానికి చెందిన మారంపెల్లి రాజయ్య అనే వ్యక్తి ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. పని సరిగ్గా చేయకపోవడంతో రాజయ్యను భీంరావు పనిలో నుంచి తొలగించాడు.గుర్తుతెలియని వ్యక్తి భీంరావు భార్య మెడలోంచి మూడు తులాల పుస్తెల తాడును అపహరించుకుపోయాడు.బాధితులు జగిత్యాల పోలీసులకు ఫిర్యాదు చేశారు.అప్పటి ఎస్సై రామ్మూర్తి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. గుర్తు తెలియని దొంగను మారంపెల్లి రాజయ్యగా గుర్తించి కోర్టుకు హాజరుపరిచారు.

కోర్టు కానిస్టేబుల్ సాబీర్ 8 మం ది సాక్ష్యులను కోర్టులో ప్రవేశపెట్టారు. ఏపీపీ జ్యోతి రెడ్డి కేసు వాదించారు. వాదోపవాదనలు విన్న జడ్జి మధు నేరం బుజువు కావడంతో ముద్దాయి మారంపెల్లి రాజయ్యకు మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధించారు. జరిమానా చెల్లించ ని క్రమంలో మరో రెండు నెలల జైలు శిక్ష అనుభవించాలని తీర్పునిచ్చారు.

కబలించిన అతివేగం

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురు యువకుల మృతి

బోయినపల్లి :మండలంలోని వరదవెల్లి పునరావా సకాలనీ వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరి గింది. రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ కొని ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందా రు.మరో యువకుడికి తీవ్రగాయాలయ్యాయి. సిరిసిల్ల మండలం రగుడు గ్రామానికి చెందిన బూర శ్రీనివా స్(25) అనే యువకుడు రాజన్నపేటకు వెళ్తున్నాడు. వేములవాడకు చెందిన పుప్పాల నరేశ్ (20), సాయి (21), శీలం శ్రీకాంత్‌లు మరో ద్విచక్ర వాహనం పై బోయినపల్లి నుంచి కొదురుపాకవైపు వస్తున్నారు. ము గ్గురు యువకులు అతివేగంగా వచ్చి శ్రీనివాస్ ప్రయా ణిస్తున్న వాహనాన్ని ఢీకొట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈప్రమాదంలో పుప్పాలనరేశ్, సాయి, శ్రీనివా స్‌లు అక్కడికక్కడే మృతిచెందగా గాయపడిన శ్రీ కాంత్‌ను చికిత్స నిమిత్తం వేములవాడ ఆసుపత్రికి త రలించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న వేములవాడ టౌన్ సీఐ, ఎస్ఐ మృతదేహాలను సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.


సంఘటనా స్థలం వద్ద వివరాలు సేకరిస్తున్న పోలీసులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాల తీసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

- బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఉద్వేగం... ఉత్కంఠ




మీరాకుమార్‌తో తన గోడు వెల్లబోసుకుంటున్న బాధిత కుటుంబసభ్యురాలు, కరీంనగర్ జైలు వద్ద పోలీసుల బందోబస్తు

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: నేరేళ్ల, జిల్లెల్ల ఘటన బాధితులకు అండగా కాంగ్రెస్ నిర్వహించిన కార్యక్రమం రెండు రోజుల పాటు ఉత్కంఠ, ఉద్వేగ పరిస్థితుల మధ్య కొనసాగింది. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం నేరెళ్ల, జిల్లెల్ల గ్రామాల మధ్య ఇసుక లారీలను దహనం చేశారని 12 మందిపై కేసు నమోదు చేసి 8 మందిని 26 రోజుల క్రితం పోలీసులు అరెస్టు చేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా పరిగణించాయి. సోమవారం సిరిసిల్లలో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభ, బాధితులను పరామర్శించడానికి కాంగ్రెస్ నాయకులు యజాతీయ నాయకురాలు, లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్‌ను ఆహ్వానించారు. పోలీసులు బహిరంగ సభకు అనుమతి ఇవ్వకపోవడం, కాంగ్రెస్ పార్టీ సభను జరిపి తీరుతామని అనడంతో రెండు రోజులుగా ఉత్కంఠ పరిస్థితులు ఏర్పడ్డాయి. పోలీసులు సిరిసిల్లలో 30 పోలీస్ యాక్ట్‌ను అమల్లోకి తెచ్చారు. కాంగ్రెస్ నాయకులు అనుమతి కోసం పెట్టుకున్న దరఖాస్తును పోలీసులు, కలెక్టర్ తిరస్కరించారు. యథావిధిగా సభ ఏర్పాటు, బాధితుల పరామర్శకు ఏర్పాట్లు చేయడాన్ని పోలీసులు తీవ్రంగా పరిగణించారు. ఆదివారం రాత్రి లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్, పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డితోపాటు ఇతర నేతలు కరీంనగర్‌కు చేరుకున్నారు.

● భారీగా పోలీసు బలగాల మోహరింపు

దీంతో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో భారీ పోలీస్ బలగాలను మోహరింపజేశారు. ఆరు వందల మంది వరకు డీఎస్పీ స్థాయి నుంచి హోంగార్డుల వరకు బందోబస్తును ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ నాయకులు అనుమతి కోసం కోర్టును కూడా ఆశ్రయించారు. సోమవారం కోర్టు నుంచి అనుమతి రాకపోవడంతో కరీంనగర్ నుంచి సిరిసిల్ల వరకు పోలీస్ బలగాలు బందోబస్తుగా ఉండడం ఏ క్షణమైనా మాజీ స్పీకర్ మీరాకుమార్‌ను అరెస్ట్ చేస్తారనే ప్రచారం సాగింది. సిరిసిల్లకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి కూడా కాంగ్రెస్ నాయకులు తరలిరాగా సిరిసిల్ల జిల్లా సరిహద్దులోనే అడ్డుకోవడంతో తిరిగి వెళ్లిపోయారు.

● నిఘా నీడలో సిరిసిల్లకు పయనం...

కాంగ్రెస్ పార్టీ ఛలో సిరిసిల్ల బహిరంగ సభ నేరేళ్ల, జిల్లెల్ల బాధిత కుటుంబాల పరామర్శకు మీరాకుమార్‌తో పాటు కాంగ్రెస్ అగ్రనేతలందరూ సిరిసిల్లకు బయల్దేరారు. కాంగ్రెస్ నాయుకులు వ్యూహాత్మకంగా నేరుగా బైపాస్ రోడ్డు నుంచి తంగళ్లపల్లి మండలం నేరేళ్ల, జిలెల్ల గ్రామాలకు మీరాకుమార్ కాంగ్రెస్ అగ్రనేతలు చేరుకున్నారు. అప్పటికే గ్రామంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్‌తో పాటు సిరిసిల్ల, జగిత్యాల ఎస్పీలు, ఆరుగురు డీఎస్పీలు, 25 మంది సీఐలు 35 మంది ఎస్‌లు, 600 మంది సిబ్బంది బందోబస్తులో ఉన్నారు. సిరిసిల్ల జిల్లా సరిహద్దులోనే పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు మీరాకుమార్ కు స్వాగతం పలికారు. మీరాకుమార్‌తో పాటు పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శాసన సభాపక్ష నేత జానారెడ్డి, ఉపనేత జీవన్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి వి హన్మంత రావు, మాజీ మంత్రులు శ్రీధర్‌బాబు, సబితా ఇంద్రారెడ్డి, గీతారెడ్డి, షబ్బీర్‌అలీ, పొన్నాల లక్ష్మయ్య, సుద్దాల దేవయ్య, మాజీ విప్ ఆరెపల్లి మోహన్, మాజీ ఎంపీ మధు యాష్కీ, పొన్నం ప్రభాకర్, డీసీసీ అధ్యక్షుడు మృత్యుంజయం బాధిత కుటుంబాలను పరామర్శించారు. మీరాకుమార్ రాకతోనే టీ ఆర్‌ఎస్, కేసీఆర్, కేటీఆర్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మీరాకుమార్ బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడారు.

● కంటతడి పెట్టిన మీరాకుమార్

ఢిల్లీ నుంచి పెద్దామె వస్తుందని తమ బాధలు వింటుందని, తమకు న్యాయం చేస్తుందని రెండు రోజులుగా బాధిత కుటుంబాలు ఎదురు చూశాయి. సోమవారం మధ్యాహ్నం మీరాకుమార్ నేరెళ్ల గ్రామ పంచాయతీ కార్యలయానికి చేరుకున్నారు. అప్పటికే లారీ ఢీకొని మృతి చెందిన భూమయ్య కుటుంబంతోపాటు పోలీస్‌లు అరెస్టు చేసి చిత్రహింసలకు గురై జైల్లో ఉన్న మాజీ సర్పంచ్ పెంట బానయ్య, కోల హరీష్, గంధం గోపాల్, చేప్యాల బాలరాజు, కుంటుంబ సభ్యులు ఉన్నారు. మీరాకుమార్ రావడంతోనే ఒక్కసారిగా కన్నీటి పర్యంత మయ్యారు. పోలీసులు అర్ధరాత్రి తమ వారిని తీసుకెళ్లిన విధానాన్ని చెపుతూ కంటతడి పెట్టారు. వారిని చిత్రహింసలకు గురి చేయడమే కాకుండా తమపై బ్రోతల్ కేసులు పెడుతామని భయపెట్టారని కులం పేరుతో దూషించారని తెలిపారు. వారి బాధ విన్న మీరాకుమార్ కూడా కంట తడి పెట్టారు. అండగా ఉంటానని, అందుకే ఢిల్లీ నుంచి వచ్చానని తెలిపారు. వారిని ఓదార్చి జిల్లెల్ల గ్రామంలోని చీకోటి శ్రీనివాస్, గణేష్, బత్తుల మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి పిల్లలను చూసి మీరాకుమార్ చలించిపోయారు. చిన్నారులను దగ్గరికి తీసుకుని మంచి చదువులు అందిస్తానని, అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. లారీలు ఢీకొని మృతిచెందిన భూమయ్య, కరుణాకర్, మల్లేశం కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. మీరాకుమార్ వెంట జిల్లా అధ్యక్షుడు మృత్యుంజయం, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నేరేళ్ల శారద, పీసీసీ ప్రధాన కార్యదర్శులు చల్మెడ లక్ష్మీనర్సింహారావు, వేణుగోపాల్, చీటి ఉమేష్‌రావు, కెకె మహేందర్‌రెడ్డి ఉన్నారు.

పర్యటన సాగిందిలా..

- 12.40 కరీంనగర్ జైల్లో బాధితులకు మీరాకుమార్, కాంగ్రెస్ నేతల పరామర్శ
- 1.30: డీసీసీ కార్యాలయంలో విలేకరుల సమావేశం
- 1.40: నేరెళ్లలో బహిరంగ సభకు అనుమతి నిరాకరిస్తూ కోర్టు ఉత్తర్వులు
- 2.30: నేరెళ్లకు పయనం
- 3:15: నేరెళ్లలో బాధిత కుటుంబసభ్యులకు పరామర్శ, ఆర్థిక సాయం అందజేత
- 4:15: జిల్లెల్లలో బాధిత కుటుంబసభ్యులకు పరామర్శ, ఆర్థిక సాయం అందజేత
- 5:30: హైదరాబాద్‌కు తిరుగుపయనం

● అనుమతివ్వకపోవడం శోచనీయం

\- మాజీ మంత్రి దానం నాగేందర్

ఆంధ్రజ్యోతి, కరీంనగర్: నేరెళ్ల బాధితులను పరామర్శించడానికి అనుమతి ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్య అవివేకమైందని మాజీ మంత్రి దానం నాగేందర్ అన్నారు. ఆయన నేరెళ్ల జైలు ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ నేరెళ్ల, జిల్లెల్ల, రాంచంద్రాపూర్ గ్రామాలకు చెందిన 8 మందిని పోలీసులు అదుపులోకి తీసుకుని నాలుగు రోజులపాటు గొడ్డునుబాదినట్లు బాదరని ఆరోపించారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో టిఆర్ఎస్ పాలనసాగిస్తుందన్నారు. గతంలో జైలు సూపరింటెండెంట్‌కు వినతిపత్రం ఇస్తే అనుమతి ఇచ్చేవారని, కాని నేడు జైళ్ల శాఖ డీఐజీ జైలులో కూర్చుని అనుమతులు పరిశీలించే అవసరమేమున్నదని అన్నారు. ప్రభుత్వం విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని దానం నాగేందర్ అన్నారు.

● కరీంనగర్ జైలు వద్ద భారీ బందోబస్తు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: నేరెళ్ల ఘటనలో కరీంనగర్ జిల్లా జలైలో ఉన్న 8 మంది బాధితులను లోక్‌స మాజీ స్పీకర్ మీరాకుమార్ పరామర్శించారు. సోమవారం మధ్యాహ్నం 12:40 గంటలకు ఆమె కరీంనగర్ జైలుకు చేరుకుని 8 మంది బాధితులను పరామర్శించారు. నాటి ఘటన, ఆ తరువాత జరిగిన పరిణామాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. మీరాకుమర్‌తో పాటు తెలంగాణ ఇన్‌చార్జి కుంతియా, ఎస్సీసెల్ ఛైర్మన్ కొప్పుల రాజు, టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎల్పీ నేత జానారెడ్డి, మాజీ మంత్రులు గీతారెడ్డి, షబ్బీర్ అలీ, ఏఐసిసి కార్యదర్శి వి హన్మంతరావులను రెం డు విడతలుగా ములాఖత్‌కు జైలు సూపరింటెండెంట్ ఎన్ శివకుమార్‌గౌడ్ అనుమతించారు. అనంతరం టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే సంపత్‌లు జైలు లోపలికి వెళ్ళినప్పటికీ వారిని అనుమతించలేదు. కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో జైలు వద్దకు చేరుకున్నారు. జైలు పెట్రోల్‌బంక్ వద్దనే భారీగా బారికేడ్లు ఏర్పాటు చేసి వాహనాలు, నాయకులు, కార్యకర్తలు జైలు ఆవరణలోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. జైలు ములాఖత్ ఉన్న వారినే ఆవరణలోకి అనుమతించాలని పోలీసు అధికారులు నిర్ణయించినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు సృష్టించమని, సహకరించాలని పొన్నం ప్రభాకర్ జైలు వద్ద విధులు నిర్వహిస్తున్న హుజురాబాద్ ఏసీపీ రవీందర్‌రెడ్డిని కోరారు. దీంతో కొందరు నాయకులను జైలు ఆవరణలోకి అనుమతించారు.

నేరెళ్ల దాడిని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తాం...

● లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: నేరెళ్లలో దళితులు, వెనుకబడిన తరగతుల వారిపై పోలీసుల దాడిని పార్లమెంట్ ఉభయసభల్లో ప్రస్తావిస్తామని, ఈ ఘటనపై జ్యుడిషియల్ విచారణ జరిపించాలని లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమార్ అన్నారు. పోలీసుల దెబ్బలతో తీవ్రంగా గాయపడి కరీంనగర్ జైలులో ఉన్న ఎనిమిది మంది బాధితులను ఆమె సోమవారం పరామర్శించారు. అనంతరం డీసీసీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల వారిని విచక్షణ రహితంగా హింసించిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయడంతోపాటు బాధితులపై ఉన్న కేసులను ఎత్తివేయాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏ వర్గాలవారైతే కోరుకున్నారో వారిపైనే పోలీసులు దాడులకు పాల్పడుతున్నారని, రక్షించేవారే భక్షకులుగా మారి దాడులు చేశారని ఆమె విమర్శించారు. ఇసుక రవాణా కారణంగా ఇప్పటి వరకు తమ గ్రామంలో ఐదుగురు చనిపోయారని అక్కడి సర్పంచ్ తెలిపారని, బాధ్యులైన ఒక్కరిపై కూడా కేసు నమోదు చేయలేదన్నారు. ఇసుక మాఫియా ఆగడాలు చూస్తే వారికోసమే ఈ తెలంగాణ రాష్ట్రం ఇచ్చామా అని అనిపిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుకమాఫియాను అంతంచేయాలన్నారు. జైలులో ఉన్న బాధితులను చూస్తే కన్నీరు ఆగడం లేదని, ఐదు రోజులపాటు పోలీసులు పెట్టిన హింసలతో ఒకరి కిడ్నీ చెడిపోగా ఒకరికి ఊపిరితిత్తుల ఎముక విరిగిందని, వారికి కరెంట్ షాక్‌లు ఇచ్చారని ఆమె అన్నారు. తమపై జరిగిన హింసను కోర్టులో చెబితే వారి కుటుంబ సభ్యులైన మహిళలను బ్రోతల్ కేసుల్లో ఇరికిస్తామని బెదిరించారని తెలిపారు. తెలంగాణ వస్తే మహిళలకు గౌరవం లభిస్తుందని ఆశించామని ఇప్పుడు అదే తెలంగాణలో సిగ్గుచేటైన పరిస్థితులున్నాయన్నారు. తెలంగాణలో దళితులపై దాడులు బాధించిందన్నారు. కష్టసుఖాల్లో తెలంగాణ ప్రజలు తనను గుర్తుచేసుకున్నందుకు దన్యవాదాలన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మీరాకుమార్

● కేసీఆర్ బంధువుల చేతిలో ఇసుక మాఫియా..

\- పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

కేసీఆర్ బంధువుల చేతిలో ఇసుక మాఫియా ఉందని, పోలీసులు వారికి ప్రైవేట్ సైన్యంగా పనిచేస్తున్నారనివిమర్శించారు. డీజీపీ అనురాగ్‌శర్మ నుంచి కిందిస్థాయి అధికారి వరకు రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే కాంగ్రెస్ చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. తన బంధువులు ఇసుక కాంట్రాక్టుల్లో ఉన్నారా లేరా, సంతోష్ రావు నేతృత్వంలో గోల్డ్ మైన్ ఇసుక రవాణా చేస్తుందా లేదా కేసీఆర్ జవాబివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్పీ ఎవరి అండ చూసుకొని రెచ్చిపోతున్నారో, డీజీపీ, ఎస్పీ ఎవరి ఒత్తిడి వల్ల ఇసుక మాఫియాకు వత్తాసు పలుకుతున్నారో చెప్పాలని ఆయన అన్నారు. నేరెళ్ల బాధితులకు న్యాయం జరిగేంత వరకు కాంగ్రెస్ పోరాడుతుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

● బాధితుల గొంతుకలమవుతాం...

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: 'నేరెళ్ల ఘటనపై జ్యుడిషియల్ విచారణ జరపాలి. బాధితుల గొంతునవుతాం' అని లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ అన్నారు. నేరెళ్ల, జిల్లెల్లలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి, మంత్రి, ఎంపీలు ఎందుకూ బాధిత కుటుంబాలను పరామర్శించడానికి రాలేదని అన్నారు. బాధిత కుటుంబాల పిల్లలకు మంచి విద్యను అందిస్తామని, బాధితులకు వైద్య సేవలు అందిస్తామని అన్నారు. దళితులు పులిబిడ్డలాగా ధైర్యంగా బతకాలని, సంపదను సృష్టించే వాళ్లం మనమే అన్నారు.

● నా నేతృత్వంలోనే ఎన్నికలకు..

\- టీపీసీసీ అధ్యక్షుడు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



తన నేతృత్వంలోనే 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీకి దిగుతుందని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం కరీంనగర్‌లో ఆయన 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్'తో ప్రత్యేకంగా మాట్లాడారు. తన నాయకత్వంలోనే వచ్చే ఎన్నికల్లో పార్టీ ముందుకు సాగుతుందని చెప్పి టీపీసీసీ అధ్యక్ష పదవిపై జరుగుతున్న ఊహాగానాలకు తెరదించారు. తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గాల పెంపు విషయంపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వెలువడిన తర్వాత కాంగ్రెస్ కార్యాచరణను ప్రకటిస్తామని చెప్పారు. నేరెళ్ల బాధితులను లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్‌తోపాటు కలిసి పరామర్శించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో రైతులు, దళితులు, అనేకవర్గాలు దగా పడుతున్నారని అన్నారు.

షీ టీం ఆధ్వర్యంలో

హ్యాక్ ఐ యాప్‌పై అవగాహన



పాటలు పాడుతున్న కళా బృందం

తిమ్మాపూర్: జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళశాలలో షీటీం ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు హ్యాక్ ఐ యాప్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి కరీంనగర్ మహిళా పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హ్యాక్ ఐ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని రిజిస్టర్డ్ కావడం ద్వారా ఆకతాయిలపై నేరుగా కంప్లైంట్ చేయవచ్చని తెలిపారు. ఎలాంటి క్రైం జరిగినా హ్యాక్ ఐ ద్వారా పోలీసులకు తెలియజేస్తే సత్వరమే చర్యలు తీసుకుంటామన్నారు. షీటీం కళాబృందం పాడిన పాటలు విద్యార్థులను ఆలోచింపజేసాయి. విద్యార్థులు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని రక్షణ పొందాలని వారు కోరారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు, డైరెక్టర్ కె వెంకట్రావు, కళాశాల సీనియర్ అధ్యాపకులు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మంత, విద్యార్థులు పాల్గొన్నారు.

కిమ్స్‌లో కొత్తగా మూడు పీజీ కోర్సులు

శాతవాహన యూనివర్సిటీ: శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని స్థానిక కిమ్స్ పీజీ కళాశాలలో మూడు కొత్త కోర్సులకు అనుమతి వచ్చినట్లు కళాశాల కరస్పాండెట్ పి దేవేందర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంకాం (కంప్యూటర్ అప్లికేషన్స్), మాస్టర్ ఆఫ్ టూరిజం (ఎంటీఎం), మాస్టర్ ఆఫ్ హ్యూమాన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (ఎంహెచ్‌ఆర్‌ఎం) కోర్సులకు గాను రాష్ట్ర కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ అనుమతిచ్చిందన్నారు. ఈ అవకాశాన్ని ఆసక్తి గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.